

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA

TELUGU DAILY

నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 254 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, డిసెంబర్, 16 , 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


# ఒక్క కొత్త విషయమూ మోదీ ప్రస్తావించలేదు

### ప్రధాని ప్రసంగం బోర్ కొట్టిందంటూ ప్రియాంక సెటైర్ రెండు పీరియడ్లు మ్యాథ్స్ క్లాసే విన్నట్లు ఉందంటూ ఎద్దేవా ఒక్క కొత్త విషయమూ మోదీ ప్రస్తావించలేదని విమర్శ అమిత్ షా తల పట్టుకున్నాడన్న ప్రియాంకా గాంధీ

న్యూఢిల్లీ,డిసెంబర్, 15 : సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం స్కూలులో లెక్కల పీరియడ్ లాగా బోర్ కొట్టిందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సెటైర్ వేశారు. మ్యాథ్స్ సర్ వరుసగా రెండు పీరియడ్లు తీసుకుంటే పిల్లలు ఎలా ఫీలవుతారో తాను కూడా అలాగే ఫీలయ్యానని చెప్పారు. తనకు మాత్రమే కాదు బీజేపీ సీనియర్లకూ అలాగే అనిపించినట్లు ఉందనేందుకు మోదీ ప్రసంగించే సమయంలో వారి హావాభావాలే నిదర్శనమని అన్నారు. ఓవైపు మోదీ ప్రసంగి స్తుండగా అమిత్ షా తలపట్టుకున్నాడని, నడ్డా చేతులు నలుపుకుంటూ కూర్చున్నాడని, పీయూష్ గోయెల్ నిద్ర పోయారని ఆరోపించారు. సభలో తొలిసారి ప్రధాని ప్రసంగం వింటుండడంతో ఆయన ఏదైనా కొత్త విషయం చెబుతారని తాను ఆసక్తిగా ఎదురుచూసినట్లు ప్రియాంకా గాంధీ చెప్పారు. అయితే, దాదాపు రెండు గంటల పాటు సాగిన సుదీర్ఘ ప్రసంగంలో మోదీ ఒక్క



కొత్త విషయం కానీ, ఒక్క మంచి విషయం కానీ చెప్పలే దని విమర్శించారు. కాగా, ప్రధాని మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ నేతలు జైరామ్ రమేశ్, కేసీ వేణుగోపాల్ కూడా విమర్శలు గుప్పించారు. మోదీ తన స్పీచ్ లో వాట్సాప్ యూనివర్సిటీ సిగ్గుపడే రీతిలో పలు అబద్ధాలు చెప్పారని ఆరోపించారు.




### వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లులపై సందిగ్ధత..!?

# లిస్టు నుంచి తొలగింపు..?

### సోమవారం లోక్‌సభ బిజినెస్ అజెండాలో కనిపించని బిల్లులు..! మోదీ సర్కారు ఊహించని నిర్ణయం..? ప్రస్తుత సమావేశాలకు మరో నాలుగు రోజులే సమయం..!

న్యూఢిల్లీ,డిసెంబర్, 15 : ఇటీవల కేంద్ర మంత్రివ ర్గం ఆమోదం తెలిపిన 'వన్ నేషన్,వన్ ఎలక్షన్' బి ల్లుల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. లోక్‌సభలో సోమవారం (డిసెంబర్ 16) ఈ బిల్లులను ప్రవేశపెట్టబోతున్నట్లు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం అనూహ్యంగా వెనక్కి తగ్గింది. లోక్‌సభ సోమవారం బిజినెస్ అజెండా నుంచి వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులను తొలగించింది. ఈ మేరకు అప్‌డేట్ చేసినలిస్టులో ఈ బిల్లులు కనిపించడం లేదు. దీంతో ఈ బిల్లులు చట్టసభల ముందుకు రావడంపై సందిగ్ధత నెలకొంది.

కాగా, ఈ బిల్లులను కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ సోమవారం సభలో ప్రవేశపెడతారని ప్రభుత్వం ఇటీవలే ప్రకటించింది. ఆ మేరకు లిస్టులో కూడా చేర్చింది. అవగాహన కోసం ఎంపీలకు బిల్లుల కాపీలను సైతం పంపిణీ చేసింది. అంతలోనే ఈ పరిణామం చేసుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఈ బిల్లులను తిరిగి ఎప్పుడు సభలో ప్రవేశపెడతారనే విషయంపై కూడా ఎలాంటి సమాచారం లేదు. డిసెంబర్ 20తో ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగియనున్నాయి. సోమవారాన్ని మినహాయిస్తే మరో నాలుగు రోజులే మిగిలి ఉంటాయి. మరి ఈ సెషన్‌లోనే సభ ముందుకు బిల్లులను తీసుకొస్తారా... లేదా? అనేది తెలియాల్సి ఉంది.

# భారత్‌లో జోరుగా డిజిటల్ చెల్లింపులు...

- దేశంలో యూపీఐ లావాదేవీల్లో కీలక మైలురాయి రికార్డు
- జనవరి నుంచి నవంబర్ వరకూ రూ.15,547 కోట్ల లావాదేవీలు, రూ.223 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయన్న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ




భారత్‌లో డిజిటల్ (యూపీఐ) చెల్లింపులు జోరుగా జరుగుతున్నాయి. దేశంలో యూపీఐ లావాదేవీల్లో కీలక మైలురాయి రికార్డైంది. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారం ఎక్స్ వేదికగా ఈ ఏడాది జరిగిన డిజిటల్ లావాదేవీలను వెల్లడించింది. ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ నెలాఖరు వరకూ రూ.15, 547 కోట్ల లావాదేవీలు జరగ్గా, రూ.223 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయని తెలిపింది. భారత్ ఆర్థిక వ్యవస్థ డిజిటల్ పేమెంట్ విప్లవం దిశగా ప్రయాణిస్తోందని పేర్కొంది.



# 42 మందితో ఫడ్నవీస్ క్యాబినెట్..

నాగ్‌పూర్,డిసెంబర్, 15 : మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సారథ్యంలోని ప్రభుత్వం 42మంది మంత్రులతో కొలువు దీరింది. ఆదివారం నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. బీజేపీ నుంచి కొత్తగా 19 మంది, ఏక్ నాథ్ షిండే సారథ్యంలోని శివసేన నుంచి 11 మంది, అజిత్ పవార్ ఆధ్వర్యం లోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నుంచి తొమ్మిది మంది మంత్రు లుగా ప్రమాణం చేశారు. ఈ నెల ఐదో తేదీన సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే..



### నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

# త్వరలో మరో డీఎస్సీ..!

హైదరాబాద్,డిసెంబర్,15, తెలంగాణ పత్రిక : నిరుద్యోగులకు తెలంగాణ డిప్యూటీ సీఎం, మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. త్వరలోనే 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ వేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాలుగా మెస్, 16 సంవత్సరాలుగా కాస్మోటిక్స్ ఛార్జీలలో పెరుగుదల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు.

### సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన..

# వెంటిలేటర్‌పై బాలుడు శ్రీతేజ

- ఈ నెల 4 సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట
- రేవతి మృతి, ఆమె 8 ఏళ్ల కుమారుడికి తీవ్ర గాయాలు
- ప్రస్తుతం సికింద్రాబాద్‌లోని కిమ్స్ కడిల్స్ ఆసుపత్రిలో చికిత్స
- అడపాదడపా జ్వరంతో ఇబ్బంది పడుతున్న బాలుడు
- పైపుల ద్వారా ఆహారం అందజేత

హైదరాబాద్,డిసెంబర్,15, తెలంగాణ పత్రిక : అల్లు అర్జున్ పుష్ప-2 ప్రీమియర్ సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద ఈ నెల 4న జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే 35 ఏళ్ల మహిళ మృతి చెందగా, ఆమె 8 ఏళ్ల కుమారుడు శ్రీతేజ తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడు ప్రస్తుతం సికింద్రాబాద్‌లోని కిమ్స్ కడిల్స్ ఆసుపత్రిలో పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ)లో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. శ్రీతేజ అడపాదడపా జ్వరంతో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడని, ట్యూబుల ద్వారా ఆహారం తీసుకుంటున్నట్టు చెప్పారు. కాగా, తొక్కిసలాట ఘటనకు సంబంధించిన నటుడు అల్లు అర్జున్‌తోపాటు డైరెక్టర్ సుకుమార్ ఇప్పటికే బాధిత కుటుంబానికి క్షమాపణలు తెలిపారు. రేవతి కుటుంబానికి అల్లు అర్జున్ రూ. 25 లక్షల ఆర్థిక సాయం ప్రకటించాడు. ఇదే కేసులో శుక్రవారం అరెస్ట్ అయిన అల్లు అర్జున్ బెయిలుపై నిన్న విడుదలయ్యారు. అలాగే, సంధ్య థియేటర్ యజమానుల్లో ఒకరైన ఎం.సందీప్, సీనియర్ మేనేజర్ ఎం.నాగరాజు, లోయర్ బాల్కనీ ఇన్‌చార్జ్ గంధకం విజయ్ చందర్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ అయ్యారు.



### వాజేడు ఎస్సై ఆత్మహత్య కేసు..

# ట్రాప్ చేసిన యువతి అరెస్ట్

### సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఈ నెల 2న ఎస్సై హరీశ్ ఆత్మహత్య రాంగ్‌కాల్ ద్వారా హరీశ్‌కు పరిచయమైన యువతి అనూష తనను పెళ్లి చేసుకోవాలంటూ ఎస్సైపై ఒత్తిడి ఆయన నిరాకరించడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని బెదిరింపు మనస్తాపంతో బలవన్మరణానికి పాల్పడిన హరీశ్



ములుగు,డిసెంబర్,15, తెలంగాణ పత్రిక:ములుగు జిల్లా వాజేడు ఎస్సై రుద్రారపు హరీశ్ ఆత్మహత్య కేసులో పోలీసులు నిన్న నిందితురాలైన యువతిని అరెస్ట్ చేశారు. హరీశ్ బలవన్మరణానికి ఆమె వేధింపులే కారణమని నిర్ధారించిన పోలీసలు కొన్ని రోజులుగా ఆమె కోసం గాలిస్తున్నారు. తనను పెళ్లిచేసుకోవాలని, లేదంటే చచ్చిపోవాలంటూ ఆమె చేసిన వేధింపులే ఎస్సై ఆత్మహత్యకు కారణంగా పోలీసులు తేల్చారు.

హరీశ్ ఈనెల 2న వాజేడు మండలం ముల్లెకట్ట వారధి సమీపంలోని ఓ రిసార్టులో తన సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కేసు విచారణలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం దుదియతండాకు చెందిన బానోతు అనసూర్య అలియాస్ అనూష ఓ కాలేజీలో స్టాఫ్ అడ్మిన్‌గా పనిచేస్తోంది. ఈ క్రమంలో ఏడు నెలల క్రితం ఓ రాంగ్‌కాల్ ద్వారా ఎస్సై పరిచయమయ్యారు. ఆ తర్వాత అది స్నేహంగా మారింది.

ఆయనను పెళ్లి చేసుకుంటే జీవితంలో స్థిరపడవచ్చని భావించి హరీశ్‌కు తరచూ ఫోన్ చేస్తూ మరింత దగ్గరైంది. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తీసుకొచ్చింది.

అయితే, అం దుకు ఆయన నిరాకరించడంతో తనను శారీ రకంగా ఉపయోగించుకుని, ఇప్పుడు పెళ్లికి తిరస్కరిస్తున్నావని ఉన్నతాధి కారులకు, మీడియాకు చెబుతానంటూ బెదిరించింది.

తనను పెళ్లి చేసుకోకుంటే చచ్చిపోవాలంటూ ఇబ్బందులకు గురిచేయడంతో మనస్తాపానికి గురైన హరీశ్ ఆత్మహత్య చేసుకున్నారు. అనూషను అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీఅఖిల్ మహాజన్ ఐపిఎస్.,
## జిల్లాలో 26 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-2 పరీక్ష
## 09.30 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేసిన అధికారులు





సిరిసిల్ల, డిసెంబర్ 15.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు,163 బిఎన్ఎస్ఎస్(144సెక్షన్)అమలు. జిల్లాలో పరిధిలో ఉన్న 26 గ్రూప్ -2 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేసామని పరీక్ష కేంద్రాల వద్ద ,రూట్ లలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి,ఎస్.ఐ స్థాయి అధికారులను నియమించమని అన్నారు.సిరిసిల్ల,వేములవాడ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రలను పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు పలు సూచలు చేశారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు సిబ్బంది ఉన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె.స్తంభించిన విద్యాశాఖ కార్యకలాపాలు
## వివిధ ఉపాధ్యాయ సంఘాలు మద్దతు సంఘీభావం

సంగారెడ్డి డిసెంబర్ 15:- తెలంగాణ పత్రిక:తమ డిమాండ్ల సాధన కోసం సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ ఎస్ ఏ) ఉద్యోగుల సమ్మె ఐదవ రోజుకు చేరింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఎంఆర్సి, కేజీవీబీ, యు ఆర్ ఎస్ భవిత సెంటర్లు డీఈఓ ఆఫీస్ ఎస్.టి.డి ఆఫీస్ లో పనిచేసే వివిధ కేటగిరీల ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ల కార్యాలయుల వద్ద సమ్మె నిర్వహించినట్లు సమగ్ర శిక్ష ఉద్యోగులు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు అనిల్ చారి ,సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యం.దత్తు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. తెలిపారు.ఈ సమ్మెకు వివిధ ఉపాధ్యాయ సంఘాలు కూడా సమ్మెకు మద్దతు ప్రకటించాయని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమ్మెతో ఎంఆర్సిలు డిఈఓ ఆఫీసులో విద్యాశాఖ కార్యకలాపాలు స్తంభించాయని ఆయన అన్నారు. కేజీవీబీ యు ఆర్ ఎస్ లలో విద్యాబోధనకు ఆటగంగ కలిగిందని ఆయన మండిపడ్డారు. తమ డిమాండ్లను తీర్చేంతవరకు సమ్మె కొనసాగిస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగులు



సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు అనిల్ చారి ,సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యం.దత్తు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల సంఘా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో గ్రూప్ 2 పరీక్షకు 10,785 మంది గై హాజరు





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్:15 తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షలు కట్టదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని గిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 19,855 మంది అభ్యర్థులకు గాను 9070 మంది హాజరు కాగా 10,785 మంది గైహాజరు అయ్యారు.

## పకట్బండిగా గ్రూప్ 2 పరీక్షలు
## బందోబస్తు మధ్య గ్రూప్ 2 ప్రశ్నాపత్రాలు తరలింపు

### - గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ : భీమ్యా నాయక్

సిరిసిల్ల, డిసెంబర్15.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. ఆదివారం ఉదయం తాడూరు పోలీస్ హెడ్ క్వార్టర్ వద్దగల స్ట్రాంగ్ రూమ్ నుంచి గ్రూప్ 2 పరీక్షల ప్రశ్నాపత్రాల తరలింపు ప్రక్రియను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య తో కలిసి పరిశీలించారు. అనంతరం తంగాలపల్లి మండలంలోని తాడూరు గ్రామం లో సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, సిరిసిల్లలోని గీతా నగర్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షలను అదనపు కలెక్టర్ తనకి చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, పోలీసు బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూమ్ నుంచి ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించామని అన్నారు. పరీక్ష కేంద్రంలో గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని, ఎక్కడ ఎటువంటి సమస్య రాలేదని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నియమాలను పాటిస్తూ పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షలను రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట సిరిసిల్ల ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ప్రజలకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది

### - మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి.
### - ఆర్భాటాల కోసం తప్ప కౌశిక్ రెడ్డి చేసింది ఏమి లేదు.
### - ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలు తీర్చడంలో విఫలం



హుజురాబాద్ డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక): ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం కొనసాగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున కమలాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఆయన ఇంటి ఇంటికి వెళ్లి తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం కన్నూరు గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రుణమాఫీ,బోనస్ ఇచ్చి రైతులను ఆదుకున్నమని,కమలాపూర్ మండల అభివృద్ధికి నిధులు కేటాయించామని ఎస్డిఎఫ్ నిధులతో అంతర్గత సీసీ రోడ్స్,డ్రైనేజీ వ్యవస్థకు కేటాయించామని అన్నారు.ప్రభుత్వ దవాఖానలో సౌకర్యాల కోసం కృషి చేస్తున్నామని,ఇప్పటికే నిధులు కేటాయించామని అన్నారు. అల్లు అర్జున్ కేసు విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని,థియేటర్ దగ్గర మహిళ మరణించినప్పుడు స్పందించని కౌశిక్ రెడ్డి ఇప్పుడు స్పందించడం విడ్డూరంగా ఉందని,పబ్లిసిటీ స్టంట్ కోసమే కౌశిక్ రెడ్డి డ్రామాలని,అందుకే లేని పోనీ అపోహలు సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ లో తన ఉనికి కోసం ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని,దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి తనకు లేదని మండిపడ్డారు.ఇలాంటి చిల్లర ఆరోపణలతో రాజకీయ పబ్బం గడుపుకునే కౌశిక్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

## నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో స్థానిక బాపూజీ
## వచనాలయ పరిరక్షణ సమితి కమిటీ తొలి సమావేశం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:15:ఈ సమావేశానికి బాపూజీ వచనాలే వచనాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ కోనేరు సాయికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం పార్టీ కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ వచనాలయంలో ప్రజలకు అందుబాటులో జిల్లా కేంద్రం నడిబొడ్డులో ఉన్నాయి. వచనాలయాలని కాపాడుకోవడం మనందరి బాధ్యత మా పార్టీ తరఫున వచనాలయ పరిరక్షణ సమితికి పూర్తిగా సహకరిస్తామని తెలిపారు అలాగే సిపిఐ నుండి హెూమయ్యగారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తలపించే విధంగా బాపూజీ వచనలఎన్నికలు జరిగాయని కళ్ళు సారా లిక్కర్ కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఒకే ఇంట్లో 20 ఓట్లు ఇంకో ఇంట్లో 10 ఓట్ల లెక్కన గతంలో పనిచేసిన అధ్యక్షులు ప్రస్తుత అధ్యక్షులు అని చెప్పుకుంటున్న వ్యక్తి దొంగ ఓట్లు నమోదు చేశారని తెలిపారు. కాబట్టి ఈ అక్రమార్కుల గుట్టెంటో ఈ సచివాలయంలో వీరు అక్రమాలకు పాల్పడుతున్నారని వీరికి వ్యతిరేకంగా పోరాటంలో మా సిపిఐ పార్టీ ప్రతి కార్యక్రమంలో కలిసి ఉంటుందని తెలిపారు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తరఫున శివ గారు మాట్లాడుతూ గతంలో దోమకొండ సంస్థానం నుండి విలువైన పుస్తకాలను ఈ యొక్క బాపూజీ వచనాలయానికి దానంగా ఇవ్వడం జరిగిందని అవి దాదాపు 30 వేల పుస్తకాలుగా ఉంటాయని తెలిసిందని ఇంత విలువైన ఈ బాపూజీ వచనాలయ కొంతమంది తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎందుకు ఇంత అష్ట కష్టాలు పడుతూ ఎన్నికల్లో ఇతరులు పోటీ చేయించనీయకుండా ఐదు సంవత్సరాలు మూడు సంవత్సరాలు అంటూ నిబంధనలు ఎందుకు పెడుతున్నారు దీని వెనుక మతలవేందో ప్రజలకు తెలియజేయడంలో పరిరక్షణ సమితి చేసే పోరాటంలో మేం కూడా భాగం పంచుకుంటామని తెలిపారు పౌరహక్కుల సంఘం నాయకులు ప్రముఖ న్యాయవాది ఆల్గో రవీందర్ గారు మాట్లాడుతూ ప్రజలు ఇంతవరకు ఈ బాపూజీ వచనాలయం లో ఏం జరుగుతుందో తెలియదని కానీ ఎన్నిక ద్వారా ప్రజలకు పట్టణ ప్రజలకు వాస్తవాలు కొన్ని బయటకు వస్తున్నాయని పూర్తి వాస్తవాలు బయటకు రప్పించి ఈ వచనాలయాన్ని పేద ప్రజలకు పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం వెళ్లే వారికి ఉపయోగపడేటట్లు చేయాలని న్యాయవాదిగా పవర్ అప్పుడు నేతగా నా ధర్మాన్ని నేను నా అండను బాపూజీ పరిరక్షణ సమితికి అందిస్తానని తెలిపారు పిడిఎస్యు విద్యార్థి నాయకుడు గణేష్ మాట్లాడుతూ గతంలో ఖలీల్ వాడి గ్రౌండ్ కోసం విద్యార్థులు సిటిజన్స్ కమిటీ కోనేరు సాయికుమార్ నాయకత్వంలో పోరాడిందని ఇప్పుడు కూడా ఈ బాపూజీ వచనాల కోసం స్థలం కోసం అవినీతిపరులకు వ్యతిరేకంగా కబ్జాదారులకు వ్యతిరేకంగా విద్యార్థులం అండగా ఉంటామని తెలిపారుబాపూజీ వచనాలయ మొన్నటి ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసిన కోనేరు సాయికుమార్ నామినేషన్ను కావాలని తిరస్కరించడం జరిగిందని ఆ విచారణ హైకోర్టులో నాలుగు వారాల్లో రాబోతుందని ప్రజలందరూ కూడా ఈ అవినీతిపరులు కళ్ళు సారా లిక్కర్ కాంట్రాక్టర్ల ఈ కుంభకోణాన్ని చేదిస్తామని విద్యార్థి లోకాన్ని బాబోయి వచనలే పరిరక్షణ సమితికి అండ దండలు అందిస్తామని తెలిపారు ..

## తుపాకులతో బెదిరించి,కాళ్లు చేతులు కట్టేసి, దొంగతనం

జగిత్యాల జిల్లా,డిసెంబర్15( తెలంగాణ పత్రిక):జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో భారీ చోరీ జరిగింది. దంపతులను తుపాకులతో బెదిరించి, వారిపై దాడి చేసి బంగారు ఆభరణాలు దొంగలించి దుండగులు పరారయ్యారు. దీంతో బాధితులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం,బాధితులు ఈశ్వరయ్య, భార్య ఇద్దరు మండల కేంద్రంలో కిరాణం దుకాణం నిర్వహిస్తారు. నిన్న ఉదయం 5 గంటల సమయంలో బాత్రూమ్కు వెళ్తుండగా నలుగురు గురు దొంగలు మంకీ క్యాప్ వేసుకొని వెనక నుండి వచ్చి కాళ్లు, చేతులు కట్టేసి, అతని భార్య ను కాళ్లు, చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి బాత్రూమ్లో బంధించారు. ఈశ్వరయ్య పై తుపాకులతో రక్తం వచ్చేలా దాడి చేశారు. బాధితుడి నుండి బ్రాస్లైట్, రెండు ఉంగరాలు, చైన్, భార్య మేడాలో నుండి మంగళసూత్రం, కమ్మలు, మొత్తంగా 10 తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల వెండి, 10 వేల నగదు దొంగతనం



చేసి పరారైనట్లు తెలిపారు. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సీసీ ఫొటేజ్ ఆధారంగా దొంగలను పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు. సంఘటన స్థలానికి చేరకున్న పోలీసులు డాగ్ స్క్వాడ్తో విచారణ చేపట్టారు.బొమ్మ తుపాకులా, నిజమైనవా? అనేది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలి..

### .గ్రామ సేవ సమితి అధ్యక్షులు సిరిపురం రవి



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 15) :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఉన్న పాఠశాలలో గ్రామ సేవా సమితి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమం ఉద్దేశించి అధ్యక్షులు సిరిపురం రవి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు గంభీరావుపేటలో చాలా సమస్యలు ఉన్నాయి అందులో కొన్ని ముఖ్య సమస్యల కోసం మాట్లాడుతూ జిల్లాలోని ఎక్కడ లేని విధంగా గంభీరావుపేట లో రోజువారి కూరగాయల మార్కెట్ ఉంటుంది అట్టి మార్కెట్ రోడ్డుపై ఉండడం వలన అమ్మేవారు కొనేవారితో పాటు ప్రయాణికులు రోడ్డుపై నడిచే సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అందుకని అట్టి మార్కెట్ ను కులగొట్టిన పాత గ్రామపంచాయతీ స్థలంలో మార్కెట్ నిర్వహిస్తే అందరికీ బాగుంటుందని దానిపై గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్ళామని అలాగే గాంధీ చౌక్ వద్ద ఉన్న మూత్రశాలలు దుర్వాసన వెదజల్లుతున్నది అట్టి దానిని పరిశుభ్రంగా ఉంచాలని గంభీరావుపేటలో ప్రత్యేకంగా పాము కాటుకి గురైన వారు ఇక్కడికి వచ్చి బాగు చేయించుకోవడం జరుగుతుంది కాని వచ్చినవారికి మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతున్నారు దీనితోపాటు వాగు పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ ను వేరే స్థలం కు మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని స్మశాన వాటికలో వసతులు నిర్మించి ఉన్నాయి కానీ వాటిని వాడకంలోకి తీసుకొచ్చేలా చూడాలి రోడ్డుపై ఉండే దుకాణదారులు దుకాణం బయట వారి సామాన్లు పెట్టడంతో అసలే చిన్నగా ఉన్న రోడ్డు మరీ చిన్నగా కావడంతో ప్రయాణికులతో పాటు వివిధ వాహనాలకు ఇబ్బందిగా మారుతుంది దుకాణదారులకు చెప్పి అట్టి సమస్యను పరిష్కరించాలి గ్రామంలో కోతుల కుక్కల విషయం పైన గ్రామపంచాయతీ స్పందించి చర్యలు తీసుకోవాలి గ్రామపంచాయతీ ప్రతి సంవత్సరం దోమల నివారణకు చర్యలు తీసుకునేవారు కానీ ఈ సంవత్సరం అట్టి కార్యక్రమాన్ని నిర్వహించలేదు వెంటనే దోమల నివారణకు గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి పైన పేర్కొన్న సమస్యలు అన్ని చిన్నవి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నవి వీటిని పంచాయతీ అధికారులు వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలి గంభీరావుపేటలో అతిపెద్ద సమస్యగా గంభీరావుపేట మరియు లింగన్నపేట హైలెవర్ బ్రిడ్జి పనులు ఆగిపోవడంతో గంభీరావుపేట ప్రజలు అయోమయానికి గురవుతున్నారు అది ఆగిపోవడానికి కారణాలు తెలియజేయాలి స్థానికులు కోరుతున్నారు పైన సమస్యల అన్నింటికీ గత కొద్ది రోజుల క్రితం కలెక్టర్ తో పాటు సంబంధిత ఉన్నత అధికారులకు ఈ సమస్యల కోసం వినతి పత్రాలు ఇచ్చాం కానీ ఇంతవరకు అట్టి సమస్యల పరిష్కారం కాకపోవడం తొ స్థానికులు ఇబ్బంది పడుతున్నారు మళ్లీ వారి దృష్టికి తీసుకుపోవడానికి మేమందరం సిద్ధంగా ఉన్నాం గంభీరావుపేట ప్రజలకు దృశ్య ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని ఇట్టి సమస్యలను పరిష్కరించాలని గ్రామ సేవా కమిటీ కోరారు ఈ సమావేశంలో అధ్యక్షులు సిరిపురం రవి గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ (రాజు పంతులు) జెల్ల బూదయ్య వేషాల రామచంద్రం తోపాటు ఇతరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

### - కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతితో మాట్లాడిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
### - మధురానగర్ చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణపై దృష్టి సారించిన ఎమ్మెల్యే
### - సానుకూలంగా స్పందించిన సిపి అభిషేక్ మహంతి

గంగాధర తెలంగాణ పత్రిక డిసెంబర్15: గంగాధర నాలుగు మండలాలకు ప్రధాన కూడలిగా ఉన్న మండలం మధురానగర్ చౌరస్తా లో ట్రాఫిక్ రద్దీతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.ట్రాఫిక్ నియంత్రణ లోపించడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మధురానగర్ చౌరస్తాలో ట్రాఫిక్ నుండి నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కరీంనగర్ సిపి అభిషేక్ మహంతిని కోరారు.ఆర్టీసీ బస్సులను రోడ్డుపై నిలపకుండా చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే సత్యం.సానుకూలంగా స్పందించిన సిపి ట్రాఫిక్ నియంత్రణ కోసం చౌరస్తాలో పోలీస్ కానిస్టేబుల్ ను డ్యూటీలో ఉంచుతామని తెలిపిన ఎమ్మెల్యేతో తెలిపిన సిపి.ఆర్టీసీ బస్సులను రోడ్డుపై నిలపకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు తెలిపిన డిపో మేనేజర్.



# సంపాదకీయం

## ఢిల్లీపై కాలుష్యపు కోరలు

ప్రపంచంలోనే అధికంగా ఢిల్లీ ఆవరణం విషం చిమ్ముతోంది. ప్రజల ప్రాణాలపై ముప్పును కమ్ముతోంది. అడుగు బయట పెడదామన్నా హడలిపోవాల్సి వస్తోంది. చలిపులి దీన్ని మరింత ప్రమాదంలోకి నెట్టివేసింది. వారం రోజుల్లోనే పరిస్థితి పీక్‌స్టేజ్‌కు వెళ్లింది. వాయువే ప్రజల ఆయువు తగ్గిస్తోంది. తీవ్రమైన కేటగిరి నుంచి కాలుష్య స్థాయి ప్రమాదకర స్థాయికి నెట్టిబడింది. ఊపిరి పీల్చేందుకే జనాలు అల్లాడుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. గాలి నాణ్యత సూచి ఏకంగా 500 చేరుకుంది. దీంతో ప్రజలు ఎయిర్ ప్యూరిఫైయర్లు, మాస్క్‌లను ఆశ్రయిస్తున్న పరిస్థితి నెలకొంది. ఇంతలా ఢిల్లీ నగరం కాలుష్యపు కోరల్లో చిక్కుకుంది. 'గాలిలో దుమ్ము, ధూళి పెరుగుతుంటే, కాలుష్యం ఇంతటి ప్రమాదకర స్థాయికి చేరుకుంటుంటే ఏం చేస్తున్నారు. గాలి నాణ్యత సూచి 300 ఉన్నప్పుడే చర్యలెందుకు తీసుకోలేదు, తక్షణమే కాలు ష్యాన్ని తగ్గించడానికి గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్(గ్రాప్)–4 కింద ఆంక్షలు విధించండి' అని జాతీయ రాజధాని సరిహద్దులోని అన్ని రాష్ట్రాలను సుప్రీం కోర్టు ఆదేశించింది. దీంతో ఢిల్లీ ప్రభుత్వం కండ్లు తెరిచింది. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భౌతిక తరగతులు నిలిపేసి ఆన్‌లైన్‌లో నిర్వహిం చాలని ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సీఎన్‌జీ, ఎలక్ట్రికల్ వాహనాలు మినహా మిగిలిన వాటిపై ఆంక్షలు విధించింది. ఢిల్లీ అంటే దేశ పాలనా కేంద్రం. కోట్లాది ప్రజల ఉపాధికి గమ్యస్థానం. అలాంటి ప్రదేశం ఇప్పుడు అత్యంత కాలుష్య నగరంగా మారిపోయింది. సందట్లో సడేమియా అన్నట్టు 'ఇలాంటి నగరాన్ని దేశ రాజధానిగా కొనసాగించాలా' అంటూ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ చేసిన వ్యాఖ్యలు అనాలోచితం. ఢిల్లీలోని గాలిని పీల్చడమంటే ప్రతిరోజు 30 నుంచి 40 సిగరెట్లు తాగడంతో సమానం అని అనేక నివేదికలు చెబుతున్నాయి. ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్ ప్రకారం కాలుష్యం కారణంగా గత కొన్నేండ్లుగా ఢిల్లీ ప్రజల జీవిత కాలం పదేండ్లు తగ్గుతోంది. కాలుష్య ధాటికి ప్రజలు కండ్ల మంటలతో అల్లాడిపోతున్నారు. శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారు. చర్మ వ్యాధులు చిరాకు తెప్పిస్తున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ప్రతి ఏడాది చలికాలంలో ఢిల్లీలో ఇలాంటి స్థితి ఎదురవుతూనే ఉంది. ఏడాదికేడాది నగరంలో వాయు కాలుష్యం పెరుగుతూనే ఉంది. కానీ ఈ ఏడాది పరిస్థితి మరింత తీవ్రమయ్యింది. దట్టంగా కమ్మేసిన పొగ మంచు. సమీప వాహనాలు కూడా కనబడని దుస్థితి. దీని ప్రభావం రైళ్లు, విమానాల రాకపోకలపైనా పడింది. దీపావళి తర్వాత బాణాసంచా ప్రభావం కూడా ఢిల్లీ పొల్యూషన్‌ను మరింత పెరిగేలా చేసింది. బాణాసంచాపై ఆంక్షలున్నా వాటిని అధికారులు పటిష్టంగా అమలు చేయలేకపోయారు. దీన్ని కూడా సుప్రీం తీవ్రంగా పరిగణించింది. గత రెండేండ్ల కంటే ఈ ఏడాది దీపావళి నాటికి నగరంలో వేడి, కాలుష్యం అధికంగా ఉన్నాయన్న సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదికను అత్యున్నత న్యాయస్థానం ఈ సందర్భంగా ప్రస్తావించింది. కాలుష్యాన్ని అరికట్టేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారో వెంటనే చెప్పాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని నిలదీసింది. ప్రపంచ పర్యావరణ సంస్థ గ్రీన్ పీస్ ప్రపంచ నగరాల్లో కాలుష్యంపై 2018లో ఓ అధ్యయనం నిర్వహించింది. దీని ప్రకారం ప్రపంచంలోని 30 నగరాలను అత్యంత కాలుష్య ప్రాంతాలుగా గుర్తించగా అందులో 22 నగరాలు ఒక్క భారతదేశంలోనే ఉన్నట్టు తేలింది. ఆ నగరాలన్నీ ఢిల్లీకి 80 కిలోమీటర్ల సమీపంలో ఉన్నాయి. ఇక స్విస్ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం వాతావరణ కాలుష్యంలో ఢిల్లీ ప్రపంచంలోనే తొలి స్థానం లో ఉందని తేల్చి చెప్పింది. ఇది తీవ్ర ఆందోళనకు గురిచేసే అంశం. అయితే కాలుష్యానికి ప్రధాన కారణం రైతులు పంట వ్యర్థాలను తగల బెట్టడం అంటూ ప్రభుత్వాలు చెబుతు న్నాయి. అయితే పంట వ్యర్థాల కంటే ఢిల్లీ చుట్టుపక్కల ప్రాంతాల్లోని పరిశ్రమలు వదిలే పొగ, వ్యర్థాలు ప్రధాన కారణంగా ఉన్నాయనేది వాస్తవం. అలాగే అక్కడ కాలుష్యానికి మరో కారణం వాహనాల పొగ. నగరంలో రోజుకు సుమారు 30 లక్షల వాహనాలు రోడ్డెక్కుతున్నాయని ఢిల్లీ ప్రభుత్వం చెబుతోంది. కేంద్ర పాలిత ప్రాంతం, దేశ రాజధాని అయిన ఢిల్లీ రక్షణ బాధ్యత కేంద్రంపైనే ఉంటుందని మోదీ ప్రభుత్వం గుర్తించాలి. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడంపై పెట్టే ఆసక్తిలో కొంతైనా వారి ఆరోగ్యంపై పెట్టాలి. కాలుష్య కోరల నుండి ఢిల్లీ నగరాన్ని కాపాడాలి. వాహనాల రద్దీని నియంత్రించాలి. చలికాలం రాకముందే ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఓ పక్కా ప్రణాళిక రూపొందించాలి. వ్యక్తిగత వాహనాలు తగ్గించి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ పెంచే విధంగా చర్యలు చేపట్టాలి. అలాగే పరిశ్రమలు వెదజల్లే వ్యర్థాలను నియంత్రించే దిశగా ఆలోచించాలి. కేంద్రం వెంటనే వీటిపై దృష్టిపెట్టకపోతే అతి త్వరలోనే లక్షలాది మంది ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది.

# సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బలేరావు సోనియా శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సోనియా మాట్లాడుతూ చలికాలంలో చలి విపరీతంగా పెడుతున్నందున రోడ్లపై, బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో భిక్షాటన చేసుకొని జీవించేవారికి ఉండేందుకు నివాసాలు లేక రోడ్ల పక్కన, బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో నిద్రిస్తారని, గత రెండు మూడు రోజుల నుంచి చలి ఎక్కువగా ఉ ండడంతో వారు చలికి ఇబ్బంది పడడంతో వారికి 150 దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో కొందరు వికలాంగులు, వృద్ధులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఫౌండేషన్ చైర్మన్ బలేరావు శంకర్, ముఖ్య సలహాదారు బలేరావు కరణ్, కోశాధికారి బలేరావు అర్జున్, తదితరులు పాల్గొన్నారు.




## గంభీరావుపేట మండల కాంగ్రెస్ యువజన కార్యవర్గం ఎన్నిక..
## అధ్యక్షులు గంగి స్వామి ఉపాధ్యక్షులు దేశెట్టి రాజశేఖర్



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 15:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ అధ్వర్యంలో నూతనంగా మండల యువజన అధ్యక్షులుగా గంగి స్వామి ఉపాధ్యక్షులుగా దేశెట్టి రాజశేఖర్ ఎన్నికయ్యారు ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ని తన సొంత గ్రామం నామాపూర్ లో ఆయన నివాసమున మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఎన్నికైన మండల యువజన కార్యవర్గం ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పార్టీ అడుగుజాడల్లో పార్టీ సిద్ధాంతాల మేరకు పని చేస్తామని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు గంగి స్వామి ఉ పాధ్యక్షులు దెశెట్టి రాజశేఖర్ లింగన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాస శ్రీనివాస్ కే చంద్రం నరేష్ కే రవి తాజుద్దీన్ కే బాబు నాగార్జున ఇఫ్రాన్ స్వామి తోపాటు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్-2 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఇంచార్జ్ పోలీస్ కమిషనర్..

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి:డిసెంబర్:15: నిజామాబాద్ జిల్లాలో గ్రూప్–2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఇంచార్జీ పోలీస్ కమీషనర్ ఆదివారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన గ్రూప్ 2 మొదటి సేషన్స్ పరీక్ష నేపధ్యంలో నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూశర్మ, ఐ.పి.యస్ ఆద్వర్యంలో వివిధ కళాశాలల యందు ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి పలుసూచనలు చేశారు. 63 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశా రు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ.ఆర్ ) శంకర్ నాయక్ మరియు ఎ.సి. పిలు సి.ఐలు,ఎస్.ఐలు,సిబ్బంది విధి నిర్వాహణలో పాల్గొన్నారు.



# సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులసమస్యలను పరిష్కరించాలి:టీఎస్ యుటిఎఫ్....



నిజామాబాద్( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి:డిసెంబర్ :15:సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.సత్యానంద్,ఓ.రమేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నిజామాబాద్ ధర్నా చౌక్‌లో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె కార్యక్రమానికి టీఎస్ యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉ ద్యోగులు అదేవిధంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయా లని,ప్రతి ఉద్యోగికి జీవిత బీమా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని,మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, పదవి విరమణ బెనిఫిట్స్ 20 లక్షలు ఇవ్వలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.సాయన్న డిచ్ పల్లి మండల బాధ్యులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ..ముస్తఫానగర్ గ్రామంలోనీ 30 మంది రైతులకు త్వరలో ఉచిత ఎరువులు అందజేత..

### .. ఉచిత ఎరువుల అందజేతకు గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్ ను ఆహ్వానించిన జనసేన మండల అధ్యక్షులు బండ సురేందర్ ..

(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 15) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన జనసేన మండల అధ్యక్షులు బండ సురేందర్ గ్రామంలోని 30 మంది రైతులకు ఉచితంగా తన సొంత ఖర్చులతో 22 12 2024 రోజున ఎరువులు అందజేయనున్నారు సురేందర్ మాట్లాడుతూ రైతులు ఎక్కువ దిగుబడి పొందడానికి ఈ యొక్క ఎరువులను అందిస్తున్నట్టు సురేందర్ అన్నారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ ను ఆహ్వానించారు ఇట్టి కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ల ఫోరం అధ్యక్షులు బండ రమేష్ యువజన నాయకులు బండ వినీత్ తదితరులు పాల్గొన్నారు



## సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు అర్పించిన కార్పొరేటర్లు,




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 15( తెలంగాణ పత్రిక) నిజాం మెడలు వంచిన దిశాలి, హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తం చేసిన ధైర్య శీలి, 530 కి పైగా సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి,స్వాతంత్ర సమరయోధుడు, సిసలైన దేశభక్తుడు,భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆదివారం రామంతపూర్ ప్రధాన రహదారి హెూమియోపతి కళాశాల ఎదురుగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మరియు హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ లికక్కిరేణి చేతన హరీష్ ముఖ్య అతిథులుగా పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారితోపాటు కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ ముత్తినేని జగదీష్, మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ కురుమ, సంజయ్ పటేల్,రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి సంకురి కుమారస్వామి, హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లా చారి, చింత కింది ప్రవీణ్, కందకట్ల దయానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు



పాలకుర్తి,డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తొర్రూర్ మార్కెట్ ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకుని పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కుటుంబ సమేతంగా కలుసుకుని ఆశీర్వాదం తీసుకున్నారు.లి ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి,కేక్ కట్ చేయించి కార్యకర్తల మధ్య ఆనందాన్ని పంచుకు న్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్యనేతలు,కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## నడుచుకుంటూ వెళ్తుండగా బైక్ ఢీకొని ఒకరికి గాయాలు...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్ :15:నడుచుకుంటూ వెళ్తుండగా బైకు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. నగరంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద ఆదివారం ఉదయం హనుమాన్ నగర్‌కు చెందిన వేముల రాసోటి అనే వ్యక్తి రోడ్డుపక్కన నడుచుకుంటూ వెళ్తుండగా.. వెనుక నుంచి బైకు వచ్చి ఢీకొట్టింది. దీంతో తలకు ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం నగరంలోని జీజీహెచ్‌కు తరలించారు.

## నెల్లికుదురు పోలీస్ స్టేషన్ ఎస్డిపిఓ తనిఖీ..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 15: మానుకోట జిల్లా నెల్లికుదురు పోలీస్ స్టేషన్ ను తొర్రూర్ ఎస్ డి పి ఓ కె.క్రిష్ణ కిషోర్ సందర్శించి విసిట్ చేశారు.ప్రతి సంవత్సరం నిర్వహించే తనిఖీలో భాగంగా శనివారం రాత్రి ఎస్ డి పి ఓ పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్, రికార్డులు,లాకప్ తో పాటు పలు గదులను,పరిసరాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో తొర్రూరు సిఐ జగదీష్,స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు పోలీసులు పాల్గొన్నారు.

## 19న,ఛలో హైదరాబాద్-గొల్ల కురుమలు..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 15: ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ.. ఈనెల 19న,చలో హైదరాబాద్ కరపత్రాన్ని జిఎంపిఎస్ మండల అధ్యక్షులు చిన్నాల కట్టమల్లు ఆధ్వర్యంలో మండలంలోని చిన్న ముప్పారం దొడ్డి కొమురయ్య సెంటర్ వద్ద ఆదివారం గొల్ల కురుమలు ఆవిష్కరించారు.దీనికి జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ.. గొర్ల పథకంలో రూ.2 లక్షల నగదు బదిలీ,50 సం.లు దాటిన గొల్ల కురుమలకు రు.5000 పెన్షన్, ప్రమాదవశాత్తు చనిపోతే రు.10 లక్షల ఎక్స్గ్రేషియా, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు, గొర్రెలకు మేకలకు ఉచిత ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు.ఇందిరాపార్కు ధర్నా కు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నర్రా అశోక్, రాజు, నరేష్, వెంకన్న, జక్కుల ఏకాంబరం, కొమ్ముల కుమార్, భాష బోయిన మదర్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల సదన్ లో దుప్పట్లో పంపిణి...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్:15 లయన్స్ క్లబ్ ఆఫ్ విజేత 320డి నగరంలోని నాల్కల్ రోడ్డు నందుగల బాల సదాన్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు టి జి ఓ అధ్యక్షులు అలుక కిషన్ తెలిపారు అలుక కిషన్ చేతుల మీదుగా విద్యార్థులకు దుప్పట్లను అందించారు లయన్స్ క్లబ్ ఆఫ్ విజేత సేవా కార్యక్రమంలో భాగంగా చలికాలంలో విద్యార్థుల చలి నుంచి రక్షణ పొందేందుకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం చైర్మన్ నారాయణరెడ్డి వ్యవహరించారు ఈ కార్యక్రమంలో టీజీవో ప్రధాన కార్యదర్శి అమృత్ కుమార్ లయన్స్ క్లబ్ ఆఫ్ విజేత సభ్యులు ఉమా. కిరణ్ .సంజీవ్. సతీష్. కపిల్ తో పాటు ఇతరు లు పాల్గొన్నారు.

## బేకరీలో బూజు పట్టిన కేకులు, కుళ్లిపోయిన కోడిగుడ్లు స్వాధీనం






జగిత్యాల జిల్లా డిసెంబర్15( తెలంగాణ పత్రిక)జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక కొత్త బస్టాండ్ అవుట్ గేట్ ఎదురుగా ఉన్న బాబా సాయి బేకరీలో మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. బేకరీలో బూజు పట్టిన కేకులు, బ్రెడ్లను విక్రయిస్తున్నారని తెలిసి కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు బేకరీలో తనిఖీలు నిర్వహించారు. బేకరీలోని ఆహార పదార్థాలను పరిశీలించగా పాడైపోయిన కేకులు, గడువు ముగిసిన చాక్లెట్లు, కేక్ ల తయారీకి తెచ్చిన కోడి గుడ్లు పగిలిపోయి పాడైపోవడం గుర్తించారు. అనంతరం వస్తువులన్నింటినీ సీజ్ చేశారు. ఇతర ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకొని చెత్త ట్రాక్టర్లో పడేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఫైన్ విధిస్తామని తెలిపారు. ఈ విషయంపై కమిషనర్‌ను వివరణ కోరగా తనిఖీలు నిర్వహించామని, వస్తువులను సీజ్?చేశామని తెలిపారు

## బిఆర్ఎస్ పార్టీ ప్రమాదబీమా చెక్కులు పంపిణీ- మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15:బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సభ్యత్వ నమోదు సమయంలో వారి పేరు పై ప్రమాదబీమా ఎల్ఐసి ఇన్సూరెన్స్ పాలసీ బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రిమియం కట్టడం వలన కార్యకర్తలు ప్రమాదవశాత్తూ మరణిస్తే వారికి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి బాధిత కుటుంబానికి 2 లక్షల రూపాయల ఆర్థిక సాయం చెక్కు పంపిణీ చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా గత కొన్ని రోజుల క్రితం మాచారెడ్డి మండలం లచ్చపేట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇద్దరు కైరంకొండ శివరాములు, జక్కుల రాంచంద్రం ప్రమాదవశాత్తూ మరణించారు వారి కుటుంబాలకు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రమాదబీమా చెక్కులను కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ చేతుల మీదగా కీ. శే కైరంకొండ శివరాములు భార్య లక్ష్మి, జక్కుల రాంచంద్రం భార్య నిలవ్వ కు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాచారెడ్డి మాజీ జడ్పిటిసి మీన్కూరి రాంరెడ్డి, నల్లవెల్లి ఆశోక్, శంకర్, గెరిగంటి లక్ష్మీనారాయణ, లచ్చపేట్ మాజీ ఎంపీటీసీ బుస శ్రీనివాస్, లద్దురి కృష్ణ యాదవ్, దినేష్ మరియు లచ్చపేట్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ వెంకటేశ్వర, మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్ట్ కు విరాళం అందజేత



చొప్పదండి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 15 చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు పట్టణానికి చెందిన దూస లావణ్య - రాము కుటుంబ సభ్యులు రూ. 18,117/- లు ఆలయ కమిటీ కమిటీ సభ్యులకు అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్పస్వామి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షుడు ఎన్న%శీ% మునిందర్, గుర్రం హన్మంత రెడ్డి, దండె లింగన్న, కటుకం మహేష్ పాల్గొన్నారు .

## నిర్లక్ష్యం చేస్తే ప్రగతి భవన్ ముట్టడిస్తాం-జిఎంపిఎస్ అశోక్.

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 15: గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తే ప్రగతి భవన్ ముట్టడిస్తామని జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వంఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈనెల 19న హైదరాబాద్ ఇందిరా పార్క్‌లోతలపెట్టిన మహా ధర్నా కు భారీగా తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ మేరకు మంచాల వెంకన్న అధ్యక్షతన ఆదివారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. దీనికిహాజరై అశోక్ మాట్లాడుతూ గొర్ల పథకంలో రూ. 2లక్షల నగదు బదిలీ,50 సం. లుదాటిన గొల్ల కురుమలకు రు. 5000 పెన్షన్ తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించా లన్నారు. కార్యక్రమంలోమంచాల హరీష్, ఆకుల రాజు, యాకన్న, వెంకన్న, కొంపల్లి శ్రీశైలం, రాంమల్లు, భత్తిపట్ల సతీష్, శ్రీశైలం, వేణు పాల్గొన్నారు.



# కెసిఆర్ కి కురుమ ప్రజలు,కురుమ విద్యార్థులు జీవితం అంత రుణపడి ఉంటారు

### -బి ఆర్ ఎస్ వి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక): -కురుమ,యాదవ్ ల అభివృద్ధికి కృషి చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని కురుమ ప్రజలు,కురుమ విద్యార్థులు జీవితం అంత రుణపడి ఉంటారు అని బి ఆర్ ఎస్ వి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ అన్నారు. కురుమలను గుర్తించి కెసిఆర్ రాజకీయంగా గతంలో ఎగ్గె మల్లేష్ కి ఎమ్మెల్సీ పదవీ ఇస్తే సభలో కెసిఆర్ పేరు కూడా చెప్పకుండా ఉ ఒడకపోవడం విడ్డూరంగా ఉంది అన్నారు. కావాలనే అనే కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ ని సభలో మాట్లాడకుండా ఎం ఎల్ సి ఎగ్గ మల్లేష్ కుట్రపడిండు అన్నారు. కెసిఆర్ కృషి వల్లనే డిసెంబర్ 29,2017 సంవత్సరంలో కోకాపేటలో కురుమ విద్యార్థి హాస్టల్ కోసం విద్యార్థి ట్రస్ట్ భవనం కోసం 5 ఎకరాలు కేటాయించడమే గాక కెసిఆర్ చేతులు మీదుగా భవన నిర్మాణం ప్రారంభం జరిగింది అన్నారు. కోకాపేటలో కురుమ విద్యార్థి హాస్టల్ కోసం అప్పటి తెలంగాణ ప్రభుత్వం ద్వారా సీఎం కేసీఆర్ విద్యార్థి ట్రస్ట్ భవనం కోసం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో హాస్టల్ భవనం బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే చివరి దశ కు చేరుకుందని కెసిఆర్ కృషి వల్లనే అంతటి భవనం నిర్మాణం జరిగిందని తెలియజేశారు. 41 కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాల కోసం స్థలాలను కేటాయించిన ఘనత అప్పటి కెసిఆర్ తెలంగాణ ప్రభుత్వానికే చెందుతుందని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఇటుక కూడా పేర్చకుండా భవనాన్ని మేము నిర్మించాం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. యావత్ తెలంగాణలో కురుమ జనానికి కెసిఆర్ ప్రభుత్వంలో వారి కృషి వల్లనే న్యాయం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కురుమ జనానికి,విద్యార్థులకి ఎలాంటి హామీలు గతంలో ఇపుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించలేదని అన్నారు. కెసిఆర్ కృషి,ముందు చూపు వల్లనే అప్పటి తెలంగాణ ప్రభుత్వం బీసీల ఆత్మగౌరవం పెంచుటకు కులాల వారిగా ఆత్మగౌరవ భవనాలు నిర్మించుకోవడానికి స్థలాలు,నగదు కేటాయించడం జరిగింది అని అందులో భాగంగా కురుమ సంఘం దొడ్డి కొమరయ్య భవనం నిర్మించుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం కొకాపేటలో దాదాపు 500 కోట్ల విలువ గల 5 ఎకరాల భూమి,20కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది అని కురుమ ప్రజలు,యావత్ బీసీ ప్రజలు నిరంతరం కెసిఆర్ కి కృతజ్ఞత భావం కలిగి ఉంటారని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో విద్యార్థి నాయకులు నిట్టు జగదీశ్వర్ తెలిపారు.

## బాపూజీ వచనలయానికి

# అభివృద్ధికి సహకరించండి ...

### రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కోరిన బాపూజీ వచనలయ కమిటీ సభ్యులు..





నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్:15 నిజాంబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్: ఆర్. భూపతిరెడ్డి . ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్ బాపూజీ వచనాలయ అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం నేతృత్వంలో నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రూరల్ శాసనసభ్యులు మాట్లాడుతూ బాపూజీ వచనాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. ఎంతోమంది విద్యార్థులు బాపూజీ వసనాలయంలో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు విద్యార్థులకు అన్ని రకాల బుక్స్ అందుబాటులో ఉంచాలని కమిటీ సభ్యులకు కోరారు. విద్యార్థుల భవిష్యత్తు ఆలోచించి మెరుగైన వసతులు కల్పించి వారికి మీరంతా ఉన్నత రంగంలోకి ఉండడానికి ప్రోత్సహించాలని కోరారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన బాపూజీ వచనాలయానికి నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులు అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ వారు అభివృద్ధికి అడుగులేస్తూ త్వరలోనే నూతన భవనాన్ని పూర్తిచేసి నూతన సౌకర్యాలతో కూడిన లైబ్రరీని అందుబాటులో ఉంచాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారం ఉన్నా మీ అభివృద్ధికి సహకరిస్తాను అని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి మీసాల సుధాకర్ రావు కోశాధికారి బి గంగాధర్ రావు ఉపాధ్యక్షులు భవంతి దేవిదాస్ సంయుక్త కార్యదర్శి సాంబయ్య. సభ్యులు లక్కంరెడ్డి. కొవ్వూరు .

జగన్ ఆ మందు విజయ్. పులగం హనుమాన్లు అరేటీ లక్ష్మీనారాయణ. గందరి మహిపాల్ రెడ్డి. ప్రతాప్ రుద్ర. గోవింద్ ప్రసాద్. జవహర్. పార్టీ అనిల్ రెడ్డి. మహమ్మద్ ఖాయం. తదితరులు పాల్గొన్నారు.

## సింగిరెడ్డి పద్మారెడ్డిని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,త్వరగా కోలుకొని ప్రజాసేవలో ఆకాంక్ష,

### కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన సింగిరెడ్డి పద్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 15( తెలంగాణ పత్రిక )బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి గత నెలలో లిఫ్ట్ ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో సింగిరెడ్డి పద్మా రెడ్డిని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, టి పిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,పిర్జాది గూడ మేయర్ అమర్ సింగ్ డిప్యూటీ మేయర్ కొత్త రవి గౌడ్,స్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్లు పలువురు నాయకులు సింగిరెడ్డి పద్మారెడ్డిని పరామర్శించారు. త్వరగా కోలుకొని ప్రజాసేవ కార్యక్రమాలలో పాల్గొనాలని పలువురు కాంగ్రెస్ నేతలు ఆకాంక్షించారు. తనపై ప్రేమా భిమానాలతో పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు శ్రేయోభిలా షులకు సింగిరెడ్డి పద్మారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా,

# గ్రామాలలో బిజెపి జెండా ఎగరవేస్తాం

### - బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్



హుజురాబాద్ డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో అత్యధిక సభ్యత నమోదు చేసి పోలింగ్ బూత్ కమిటీలు నియామకం లో భాగంగా జమ్మికుంట మండలంలోని మాచనపల్లి మరియు పెద్దంపల్లి గ్రామాలలో బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బిజెపి పోలింగ్ బూతు అధ్యక్షులుగా191-పొలసాని సంపత్ రావు,192-గాండ్ల శ్రీనివాస్,193-వీర్ల సాంబమూర్తి,195-కేశిరెడ్డి రాజిరెడ్డిమండల ఎన్నికల అధికారి అలుగువెల్లి సమ్మిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దొంతరవీణ రమేష్ యాదవ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, పైండ్ల మోహన్ రెడ్డి, వనమాల, బండారి బాలచందర్, పుట్టాల మల్లేష్, బండారి బాలరాజు, బండారి తిరుపతి, వేల్పుల మల్లేష్, బండారి రమేష్, బాల్ రెడ్డి, తిప్పారావు సురేష్, తిరుపతి రెడ్డి, రామ్ రెడ్డి సమక్షంలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలు లను ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని అందుకు అనుగుణంగా కార్యకర్తలు కష్టపడి పనిచేసి బిజెపి అభ్యర్థుల గెలుపు కృషి చేయాలని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక : భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కాటిపెల్లి రాజవ్వ 28,000/-, చిపిరిశెట్టి లింగయ్య 12,000/-, కట్ట లక్ష్మీరాజం 16,000/- రూపాయల చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి అధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపెల్లి అజయ్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, ఫ్యాక్స్ చైర్మెన్ కానుగంటి శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్, మాజీ ఉపసర్పంచ్ ఎండి మబ్బుల్, కొత్తపెల్లి కిరణ్, చెట్ పెల్లి నాగరాజ్, అంగడి ఆనంద్, ముదిగొండ మహేష్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు అందించడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించడానికి కృషి చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ కార్యక్రమం



మేడిపల్లి, డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక) :

మేడిపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అధ్యక్షతన మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మాజీ ఎమ్.పి.పి దొనకంటి ఉమాదేవి రాజరత్నాకర్ రావు, మండల అధ్యక్షులు క్యాతం సత్తి రెడ్డి, ఎమ్.పి.టి.సి మకిలి దాసు, అజిత్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు దేశవేని కృష్ణ అధ్వర్యంలో మెండ శైలజ రవికి 15.000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేతవేని మహేందర్, మోతే రాజ్ కుమార్, మరిపెల్లి జలంధర్, మోతే జంపి, లక్ష్మణ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో ఎం ఎల్ సి కవిత పర్యటన



డిసెంబర్15(తెలంగాణ పత్రిక):జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలంలోని కస్తూర్బా పాఠశాలను సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్‌పెంచిన డైట్ చార్జీలను కస్తూర్బా పాఠశాలలకు వర్తింపజేయకపోవడం బాధాకరం. కస్తూర్బా పాఠశాలలకు కూడా పెంచిన డైట్ చార్జీలను వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 472 కస్తూర్బా పాఠశాలలున్నాయి విద్యార్థులు అందరికీ పౌష్టికాహారం అందించాలి. సర్వ శిక్ష అభియాన్ కింద పాఠశాలల్లో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేస్తామని గతంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు ఈ ఉపాధ్యాయులందరినీ కూడా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం కెసిఆర్ మొదలుపెట్టిన గురుకుల పాఠశాలల లక్ష్యాన్ని దెబ్బతీయకూడదు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ప్రభుత్వం రాజీ పడకూడదు.

## కరాటే మనిషి ఆత్మవిశ్వాసన్ని పెంచుతుంది : వై ఎస్ ఆర్.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక) మేడ్చల్ నియోజకవర్గం ఎదులాబాద్ లోని డీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో కె ఎల్ బి మరియు అమికబుల్ అకాడమి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి జాతీయ ఓపెన్ తైక్వాండో పోటీలను ప్రారంభించి పోటీలను ఆసక్తిగా తిలకించిన మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 500 మంది తైక్వాండోలో శిక్షణ పొందిన యువతీ యువకులు పోటీ పడుతున్న పోటీలు నిర్వహించడం గొప్ప పరిణామం అని,అదే విధంగా దేశంలో యువతీ యువకుల్లో ఉన్న నైపుణ్యా లను వెలికి తీసి వారికి మెరుగైన శిక్షణ అందించడం ద్వారా వారు అంతర్జాతీయ వేదికలపై భారతదేశ పతాకాన్ని సగర్వంగా చాటి చెప్పే విధంగా తయారయ్యేందుకు ఇతోధికంగా కృషి చేస్తున్న ఇటువంటి అకాడమీల యొక్క కృషిని మనమందరం అభినందిస్తూ మన పిల్లలను కూడావారి ఆసక్తులకు అనుగుణంగా వారిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.



## గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం తెలంగాణా




చొప్పదండి తెలంగాణ పత్రిక డిసెంబర్15: చొప్పదండి మండలం రాగంపేట గ్రామం లోగామ ఫౌండేషన్ సీఈఓ దుర్గా ప్రసాద్ ఆదేశాల మెరకు గామా ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకి ఆహారభద్రత లో భాగంగా ఈ రోజు అదివారం గామా ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు (నర్సయ్య)పొలు మరియు గామా ఫౌండేషన్ చొప్పదండి ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్ ,ఉపాధ్యక్షులు గజ్జెల సతీష్ ఆధ్వర్యం లో రాగం పేట గ్రామం లో 20 కుటుంబాలకి ఆహారభద్రత, లో భాగంగా చొప్పదండి పట్టణం లో ఆహారభద్రత, లో భాగంగా 10 కుటుంబాలకి నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ముఖ్య అతిథులు రాగం పేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ లత - రాజేశం,తాజా మాజీ ఎంపీటీసీ సింగి రెడ్డి కృష్ణ రెడ్డి హాజరు కావడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో చొప్పదండి ఎం సి ఓ గసికంటి సమత ఎం సి ఓ మామిడి లత, ఎం సి ఓ కల్లెపల్లి శైలజ. ఎం సి ఓ కుక్కల శిరీష మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## మల్లి మల్లన్న బోనాల జాతర



తెలంగాణ పత్రిక డిసెంబర్ 15 జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలపరిధిలోని మల్లి మల్లన్న బోనాల జాతర సందర్భంగ పల్లకి సేవ ఊరేగింపు ఈ కార్యక్రమం మల్లి మల్లన్న ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి సామాజికవేత్త కోలన్ నరసింహారెడ్డి సిద్ధారెడ్డి రాజు విట్టల్ బడక రాజు సంజు రెడ్డి మొగులప్ప మాణిక్ ప్రతాపరెడ్డి రాకేష్ పాల్గొన్నారు

## పట్టణ మేరు సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15: కామారెడ్డి జిల్లా మేరు సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగాగట్లభాను,ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల దేవేందర్, కోశాధికారి గా గట్ల బాలు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేరు సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు.

## గుమ్మడి ఆశ్రమంలో మమ్ములనేని రాజశేఖర్ జన్మదిన వేడుకలు



కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 15మా కోటగిరి మండలంలోని ఏక్లాస్ పూర్ గుమ్మడి ఆశ్రమంలో ఆడికేశ్ లింగమయ్య ఆలయ నిర్మాణ దాత ఆలయ చైర్మన్ మమ్ములనేని రాజశేఖర్ జన్మదిన వేడుకలను ఆశ్రమ ఆవరణలోపిల్లలఅందరూ కలిసి కేక్ కట్ చేసిజన్మదిన వేడుకలను ఘనం గానిర్వహించారు.మమ్ములనేని రాజశేఖర్‌కు వీడియోకాల్‌ద్వారా పిల్లలందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలందరికీ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బస్వాపూర్ వాసుబాబు( శ్రీనివాసరావు) మాజీ సర్పంచులు దేగం హనుమంతు గోపు సాయిలు దేవుని గుట్ట ఉపసర్పంచ్ మద్దినేని చలపతిరావు ఓలే లింగప్ప హనుమంతరావు ఆశ్రమ నిర్వాకులు నీరడి మధు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి పనులు.. మౌలిక వసతుల కరవు..!

పెద్దపల్లి :సుల్తానాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు-మన బడి కింద రూ.20 లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు నిర్మాణం గోడలకే పరిమితమైంది. పెద్దపల్లి పట్టణం మచిలిఖేడ ప్రాథమిక ఉర్దూ పాఠశాల ముందు మురుగు నీటి దుర్వాసన విద్యార్థులను అనారోగ్యానికి గురి చేస్తోంది. ఇక్కడ 24 మంది విద్యార్థులుండగా అమ్మ ఆదర్శ కమిటీలో వంటశాల, మూత్రశాలల నిర్మాణం గోడలకే పరిమితమైంది. పట్టణంలోని మురుగు నీరు ఈ కాలువ నుంచే ప్రవహిస్తోంది. ఓదెల మండలం హరిపురం ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పశువులు సంచరిస్తున్నాయి. శ్మశాన వాటిక సమీపంలో బడి ఉండటం శవాలను కాల్చివేసే సమయంలో గదుల్లోకి పొగ వస్తుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. రెండేళ్లుగా 'మన ఊరు-మన బడి' పనులు ఎక్కడికక్కడే అసంపూర్తిగా వెక్కిరిస్తున్నాయి. ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో పనులు మొక్కుబడిగా సాగుతున్నాయి. జిల్లాలో 539 పాఠశాలల్లో 26,215 మంది విద్యార్థులు చదువుతున్నారు.

## విదేశాల్లో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నేటి తరం ఉద్యోగులకు హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులు అవసరం

### - బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి




నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 15:విదేశాల్లో ఉద్యోగాలకోసం ఎదురుచూస్తున్న నేటి తరం నిరుద్యోగులకు హెూటల్ మేనేజ్మెంట్లో ని ఉద్యోగులకు హెూటల్ మేనేజ్మెంట్ లోని పలు కోర్సులు ఎంతో ఉపయోగమని మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గంగస్థాన్-1 లోని యు వి హెూటల్ మేనేజ్మెంట్ ఆఫ్ కాలేజ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....చైనా లాంటి పెద్ద దేశాలు వివిధ వ్యాపార వాణిజ్య సమూహాలతో పాటు హెూటళ్లకు కూడా అంతే ప్రత్యేక స్థానం కల్పిస్తారని,అందుకే అక్కడ హెూటళ్లకు ఆదరణ ఎక్కువగా ఉంటుందన్నారు. హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులు పూర్తి చేసిన వారు విదేశాలతో పాటు మనదేశంలో కూడా స్వతహాగా హెూటల్లో నెలకొల్పి ఆహార ప్రియులను ఆకర్షిస్తున్నారన్నారు. హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులు ఇదివరకు హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలకే పరిమితమై ఉండేదని, కానీ ప్రస్తుతం నిజామాబాద్ నగరంకు కూడా ఇక్కడున్న నిరుద్యోగులకు హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులను అందివ్వడానికి నిర్వాహకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. యు వి కాలేజ్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ నిర్వాహకుడు సుజన్ కుమార్ భవిష్యత్తులో హెూటల్ మేనేజ్మెంట్ ఆఫ్ కాలేజీ రంగంలో మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.అలాగే ఇందులో చదివే విద్యార్థులు ఆయా కోర్సులను శ్రద్ధగా నేర్చుకుని కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హుందాన్, డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావుతదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్ష

### -మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15: తెలంగాణ పత్రిక: రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 5,855 మంది అభ్యర్థులకు గాను, 2,868 మంది హాజరు కాగా, 2,987 మంది గైర్హాజరు అయ్యారని 5,855.అభ్యర్థులకు గాను, మధ్యాహ్నం సెషన్ లో 2859 పరీక్ష రాయిగా, 2,996 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడించారు.

## నెహ్రూ యువ కేంద్ర (ఎన్ వై కే ఎస్ ) మై భారత్ సహకారంతో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో క్రీడా పోటీల నిర్వహణ



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 15)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఈ రోజు నెహ్రూ యువ కేంద్ర (ఎన్ వై కే ఎస్ ) మై భారత్ సహకారంతో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో బోయినిపల్లి ప్రభుత్వ పాఠశాల మైదానంలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 21 టీములు కబడ్డీ వాలీబాల్ రన్నింగ్ షెటిల్ క్రీడాకారులు పాల్గొని కబడ్డీ మొదటి బహుమతి బోయినిపల్లి టీం రెండో బహుమతి తడగొండ టీం వాలీబాల్ మొదటి బహుమతి నీలోజిపల్లి టీం రెండో బహుమతి కొదురుపాక టీం విజయం సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి శంకర్, ఏ ఎం సి చైర్మన్ ఎల్లేష్, బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, ఉప స ర్పంచ్ పిట్టల మోహన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, పెంచల మహేష్, కార్యక్రమాన్ని ప్రారంభించి క్రీడాకారులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ వై కే ఎస్ ప్ర వాలంటరీ స్వామి కుమార్, పీటి బోయిని సంతోష్, హనుమాన్ యూత్ అధ్యక్షులు గంగిపల్లి రాజశేఖర్, సభ్యులు. నల్లగొండ రాకేష్, గుంటి సాగర్, సపంత్, నవీన్, జంగ తిరుపతి, పినుమని అరవింద్, గర్రొపెల్లి మనోజ్, గడిల మహేష్, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు దుప్పట్లు స్వెటర్స్ పంపిణీ ఏటూరు నాగారం. సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్



ఏటూరునాగారం డిసెంబర్15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు 300దుప్పట్లు220. స్వెటర్స్ .100 మఫ్లర్స్ . పీపుల్ హెల్పింగ్ 0 చిల్డ్రన్స్ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం సీఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ గుత్తి కోయగూడాలు ముసలమ్మతొగూడెం .మోద్యాల తో గూడెం,చింతలపాడు. గుర్రాల బావిలో గూడెం ప్రజలకు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ ఎముకలు కోరికే చలి నుండి అటవి గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించడం కోసం స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో దుప్పట్లు సామాగ్రి అందించడం జరిగిందని. గుడాలలో ఏమన్నా సమస్యలు నెలకొన్నట్లయితే తమ దృష్టికితీసుకొని రావాలని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు భోగం సంతోష్ .శ్రీకాంత్. ప్రసన్న. అఖిల తదితరులు పాల్గొన్నారు.

### కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



జగిత్యాల జిల్లా డిసెంబర్16( తెలంగాణ పత్రిక): రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రారంభం అయ్యాయి. జిల్లాలోని కోరుట్లలో అరుణోదయ కాలేజ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పాటు జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ కాలేజ్, జేఎన్టీయూ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ బి,సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలునిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారంఉదయంసెషన్ లో జరిగిన పరీక్షకుజిల్లాలో మొత్తం10,907 మందిఅభ్యర్థులకు గాను, 5274 మంది హాజరు కాగా, 5633 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీ గా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.



## సాగర్ ఆయకట్టులో మందకొడిగా నాట్లు



హుజూర్‌నగర్ : నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టులో వరిసాగు ముందుకు సాగడం లేదు. మందకొడిగా వరినాట్లు వేస్తున్నారు. నేటికి 40 శాతం పూర్తికాకపోవడం విశేషం. సాధారణంగా ఈ సమయానికి 80 శాతానికిపైగా పూర్తి కావాల్సి ఉంది. నీరు ఆలస్యం కావడంతో పాటు ఎల్‌నినో ప్రభావంతో ఈసారి సైతం కరవు వస్తుందనే భయాందోళనలతో ముందుగా ఎవరూ నార్లు పోసుకోలేదు. నీటి విడుదల అనంతరమే నార్లు పోసి నేరుగా విత్తుకోవడం మొదలు పెట్టారు. ఉమ్మడి జిల్లాలోని ఆయకట్టేతర ప్రాంతాల్లోనూ ఆలస్యంగా 'సాగు'తున్నారు. వర్షాల జాడ లేకపోవడం, కూలీల కొరత వేధించడం, నేటికీ చెరువులు 30 శాతం నిండకపోవడం వంటి కారణాలతో నాట్లు ఆలస్యం అవుతున్నాయని అధికారులు, రైతులు పేర్కొంటున్నారు.రైతులను ఏటా వేధిస్తున్న సమస్య కూలీల కొరత. గతంలో 40 మందితో గుంపు ఉన్న మేస్త్రీ కింద ఇప్పుడు 15 నుంచి 25 మంది ఉంటున్నారు. కొత్త తరం వారు నాట్లకు ఆసక్తి చూపడం లేదు. కూలీల సంఖ్య తగ్గడంతోపాటు నారు ఒకేసారి రావడంతో కూలీల కొరత ఏర్పడింది. దూర ప్రాంతాల నుంచి తీసుకురావడానికి సైతం కష్టంగా ఉంది. గతంలో నూతనకల్, తుంగతుర్తి, మోతె వంటి ప్రాంతాల నుంచి ఆయకట్టులోని గరిడేపల్లి, నేరేడుచర్ల, హుజూర్‌నగర్ ప్రాంతాలకు కూలీలు వచ్చేవారు. ఇప్పుడు రావడం లేదు.

## రహదారుల వెంట మొక్కల జాడేది..?



మల్యాల:ఏటా ప్రభుత్వం గ్రామాల్లో రహదారుల వెంట మొక్కలు నాటుతున్నా.. సంరక్షణపై పర్యవేక్షణ లేకపోవడంతో మొక్కలు కానరావడం లేదు. జిల్లాలోని 18 మండలాల పరిధిలో ఈ సంవత్సరం ఇంటింటికీ 12 లక్షలు, రహదారులకు ఇరువైపులా నాటేందుకు 24 లక్షల మొక్కలు సరఫరా చేసింది. అదనంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన విభాగం కింద రైతులకు మామిడి, జామ. కొబ్బరి, డ్రాగన్‌ఫ్రూట్, మునగ, సపోట, సీతాఫలం, అల్లనేరేడు, నిమ్మ, ఆయిల్‌పాం మొక్కల కొనుగోలుకు మొక్క రకాన్ని బట్టి రూ.40 నుంచి రూ.110 వరకు చెల్లిస్తోంది. మునగ మొక్కకు మాత్రం రూ.1000 అందజేస్తూ ఏడాదిపాటు సంరక్షణ బాధ్యతను అప్పగిస్తోంది. మొక్కలు నాటడానికి అవసరమైన గుంతలు తవ్వడానికి ఒక్కోదానికి రూ.46 నుంచి రూ.56 వరకు అందజేస్తుంది. మూడేళ్లపాటు సంరక్షణకు ఒక్కో మొక్కకు రూ.12.25 నుంచి రూ.15 వరకు రైతుకు చెల్లిస్తోంది. రహదారులకు ఇరువైపులా, గుట్టల ప్రాంతంలో నాటే మొక్కలకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద కూలీలకు నిర్ణీత ధరతో మూడేళ్ల సంరక్షణ బాధ్యతను అప్పగించి ఏటా 8 నెలలపాటు పనిదినాలు కల్పిస్తోంది. నాటిన మొక్కలు 100 శాతం బతికితే ప్రతి రోజు రూ.272 చొప్పున కూలీ అందజేస్తారు.

## జల సిరి.. అంతటా వరి..

జగిత్యాల:ఉమ్మడి జిల్లాలో ఈ వానాకాలంలోనూ వరి ప్రధాన పంటగా నిలవనుంది. ఎల్‌ఎండీ ఎగువ ఆయకట్టుకు ఎస్సారెస్పీ నీటి విడుదల.. ఎల్లంపల్లి ఎత్తిపోతలతో వరద కాలువ ద్వారా పంటలకు అందించే అవకాశంకలగటం, సాధారణానికి మించి వర్షపాతం నమోదు కావటంతో వరి నాట్లు జోరందుకున్నాయి. వ్యవసాయ శాఖ తాజా నివేదిక ప్రకారం కరీంనగర్ జిల్లాలో అన్నిపంటల సాగు 89.07 శాతానికి, పెద్దపల్లి 86.19, జగిత్యాల 73.27, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 88.54 శాతానికిచేరింది. ఈనెలాఖరు వరకు వరినాట్లు వేసేందుకు, అతిస్వల్ప కాలిక రకాలతో సెప్టెంబరు మొదటివారం లోపు నాట్లు వేసేందుకు, నేరుగా వెదజల్లి వరి విత్తనాలను విత్తేందుకు అదనుండటం.. ఖాళీ నేలల్లో నువ్వు, కూరగాయలు తదితర పంటలను పండించే అవకాశం ఉండటంతోఅన్ని జిల్లాల్లోనూ సాగువిస్తీర్ణం వందశాతం దాటే అవకాశముంది. నిరుడు వానాకాలంతో పోలిస్తే కేవలం పసుపు సాగువిస్తీర్ణం మాత్రమే పెరగగా పత్తి,మక్క,సోయాబీన్, పెసర, మినుము, అలసంద తదితర తగ్గిఈ పంటల స్థానంలో వరిసాగు విస్తీర్ణం గణనీయ ంగా పెరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించటంతో సన్న రకాల సాగువిస్తీర్ణం పెరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## జొన్న పంటలో పుష్కలంగా ఇథనాల్..

వరంగల్: చాలామంది తెల్ల, పచ్చ జొన్నలు తమ ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆహారంలో భాగం చేసుకుంటారు. ప్రస్తుతం దేశంలో మరో రకం జొన్న పంట సాగుపై వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశోధలు చేస్తున్నారు. అయితే తియ్యగా ఉండే ఈ రకం జొన్న తినడానికి ఉపయోగించరు. ఇందులో ఇథనాల్ ఎక్కువగా లభిస్తుంది. దీన్ని పెట్రోల్‌లో కలిపేందుకు వినియోగిస్తున్నారు. పెట్రోల్ దిగుమతిని తగ్గించి, పర్యావరణాన్ని రక్షించేందుకు పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలని కేంద్ర లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం 12 శాతం ఇథనాల్ మాత్రమే పెట్రోల్‌లో కలుపుతున్నారు. ఇప్పటిదాకా.. చెరకు నుంచి తీసిన ఇథనాల్‌ను మాత్రమే వాడుతున్నారు. చెరకు విస్తీర్ణం రోజురోజుకూ తగ్గిపోతోంది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోతోంది. అందుకే ఇథనాల్ ఉత్పత్తి కోసం శాస్త్రవేత్తలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. తియ్యటి జొన్న పంటలో ఇథనాల్ పుష్కలంగా లభిస్తుందని గుర్తించి.. భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్) తోడ్పాటుతో దీనిని ఉత్పత్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఐకార్‌కు అనుబంధంగా పనిచేసే హైదరాబాద్‌లో ఉన్న భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ.. దేశంలో తియ్యటి జొన్న విత్తనోత్పత్తి కోసం సాగు చేస్తోంది.ఇందులో భాగంగానే వరంగల్ రీజియనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ లో కూడా రెండెకరాల్లో 'జైకార్ రసీలా' అనే రకం జొన్నను సాగు చేశారు.

# గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలు తనిఖీలు....

### -కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 15:జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్ష కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. అదివారం రామగిరి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కాకతీయ డిగ్రీ, పీజీ కళాశాలలో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణ గదులను, ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. గదులను పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు.కల్కర్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి...

### - సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపు



హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 15(తెలంగాణ పత్రికమతోన్మాద శక్తుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య పిలుపునిచ్చారు సిపిఎం హనుమకొండ జిల్లా 2 వ మహాసభలు రెండో రోజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్పు వేయడం కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని ఆ ప్రయత్నాలను ప్రజలు అడ్డుకోవాలని కోరారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో ఫెడరల్ స్పూర్తికి విరుద్ధమని పార్లమెంటులో బిల్లును ప్రవేశ పెట్టడం కోసం బిజెపి ప్రయత్నం చేస్తుందని దీన్ని వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు దేశంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో మైనార్టీల మీద పెద్ద ఎత్తున దాడులు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. తినే తిండి కట్టే బట్ట కూడా తను చెప్పిన విధంగానే ఉండాలని మతోన్మాద శక్తులు దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతూ ప్రజా సంపదను లూటీ చేస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం సిపిఎం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుందని ప్రజలు కూడా ఆ రకంగా తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాల సవరణ చేసి కనీస వేతనాలు పని భద్రతా లేకుండా చేస్తున్నాడని నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతు చట్టాలని వెనక్కి తీసుకుంటామని దేశ ప్రజల సాక్షిగా చెప్పిన ప్రధానమంత్రిని వాటిని తిరిగి అమలు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని రైతులకు గిట్టుబాటు ధర స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని నాగయ్య డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా నాయకులు గాదె ప్రభాకర్ రెడ్డి సారంపల్లి వాసుదేవ రెడ్డి బోట్ల చక్రపాణి రాగుల రమేష్ గుమ్మడి రాజుల రాములు యం చుక్కయ్య వాంకుడోతు వీరన్న గొడుగు వెంకట్ పుల్ల అశోక్ ఎల్. దీప సుచందర్ డి. తిరుపతి లకు పాటు ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి 25 వేల రూపాయల విరాళం

### -బి జె వై ఎమ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దొంతమోని నరేందర్ గౌడ్

### -ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి



యాచారం డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక):-యాచారం మండలం మాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి బి జె వై ఎమ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దొంతమోని నరేందర్ గౌడ్ ఆదివారం రోజు అంబేద్కర్ కమిటీ సభ్యులకి 25 వేల రూపాయల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా దొంతమోని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.అంబేద్కర్ ఆ స్థాయికి ఎదగడం కోసం ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నారో వాటిని భావితరాలకు తెలియచేసే బాధ్యత తీసుకోని ఆయన బాటలో నడవడానికి కృషి చేయాలన్నారు.విగ్రహ ఏర్పాటులో తనను కూడా భాగస్వామ్యుడిని చేసినందుకు సంతోషం వ్యక్తం చేసారు.అనంతరం విగ్రహం ఏర్పాటు చేయడం కోసం కష్టపడుతున్న కమిటీ సభ్యులను అభినదించారు.విగ్రహ నిర్మాణానికి సహకారం కావాలని కోరగానే వెంటనే స్పందించి ఆర్థిక సహకారాలు అందించిన దొంతమోని నరేందర్ గౌడ్ కి అంబేద్కర్ నిర్మాణ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మంద లింగం,ఉపాధ్యక్షులు చిన్నోళ్ల యాదయ్య,అంబేద్కర్ కమిటీ సభ్యులు చిన్నోళ్ల యాదయ్య,చిన్నోళ్ల జహంగీర్,గుడుగుంట్ల రమేష్,పోలే జంగయ్య,గడ్డమీద యాదయ్య,నల్లవెల్లి లక్ష్మయ్య, ముత్యాలు మాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేయి గొంతులు లక్ష డప్పులతో జనవరి 27 న మాదిగ ల మరో దండోరా



బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని పర్యవేక్షకులు మంథని సామ్యెల్ మాదిగ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం మాదిగలు ఉపకులాలు మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైందని గుర్తు చేస్తున్నాం.సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముప్పై ఏళ్ల మాదిగల పోరాటం సుప్రీంకోర్టు తీర్పు ద్వారా విజయం సాధిస్తే దాని అమలుకు అడ్డు పడుతూ కొంతమంది స్వార్ధ పర సంపన్న మాల వర్గాలు కుట్రలు చేస్తున్నారని ఎంతమంది అడ్డు వచ్చినా వర్గీకరణ ఆగదని అందుకు యావత్తు మాదిగ జాతి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం.దేశం లో ప్రపంచంలో తమ హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు జరిగాయి, జరుగుతున్నాయి.కానీ సోదర కులాలకు హక్కులు వద్దు అనే ఉద్యమాన్ని మాల సంపన్నులు చేస్తున్నారని దీనిని యావత్తు సమాజం గమనిస్తున్నదని మీ గుర్తు చేస్తున్నము.బాన్సువాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి ఎంఎస్ఎఫ్ మరియు అనుబంధ సంఘ సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి,బాలాపురం లావణ్య ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మెక్కా సాయి మాదిగ,విజయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ బాన్సువాడ నియోజకవర్గ సీనియర్ నాయకులు గరుగళ్ళ బాలరాజ్,దాకయ్య,శివరాజ్,సాయిలు గరుగళ్ల సాయిలు, బంగారం, రవి, గంగాధర్, ఎర్రోళ్ల సాయిలు,రమేష్,ఎంఎస్ఎఫ్ నాయకులు,టేకుర్ల శేఖర్ పవన్ సాయిలు దత్తు మహేష్ పాల్గొన్నారు

# నస్పూర్ లో ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు



నస్పూర్, డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక): నస్పూర్ మున్సిపాలిటి పరిధిలోని శ్రీరాంపూర్ అర్కే8కాలనీలోని శ్రీ గణపతి శిరిడి సాయిబాబా దేవాలయంలో ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం బాబా వారికి 108 కలిశాలతో పాలాభిషేకం, లక్ష పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు వేలదిగా భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సురేఖ దంపతుల సహకరంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ వేణు, మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, సంపత్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏల్పుల రవీందర్, చిలుక మల్లేష్, పొట్లచెర్ల రాములు, బండి తిరుపతి, కౌన్సిలర్ కుమార్, స్వాములు సూరం మోహన్ రెడ్డి స్వామి , రాజేందర్ స్వామి, రాకేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,కాసుల బాలరాజ్





బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారు తెలంగాణ తిరుమల దేవస్థానము (టిటిడి ) శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు,పోచారం శంభు రెడ్డి కామారెడ్డి జిల్లా రైస్ మిల్ అసోషియేషన్ సభ్యుల సహకరంతో తెలంగాణ తిరుమల దేవస్థానములో ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా నిత్య అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న రైస్ మిల్ అసోషియేషన్ సభ్యులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు అనంతరం నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి వాస్తవ్యులు శ్రీమతి నళిని – శ్రీ దయానంద్ జరిపించిన శ్రీలక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు,బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడమే ధ్యేయం

### -ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### -2కోట్ల 91 లక్షల 30 వేల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు



తుర్కయాంజల్ మున్సిపాలిటీ డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక):ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని నియోజకవర్గంలో ఐదు సంవత్సరాల పాలనలో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తానని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.ఆదివారం రోజు తుర్కయాంజల్ మున్సిపాలిటీలో 2కోట్ల 91 లక్షల 30 వేల రూపాయల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసారు.మున్సిపాలిటీలోని 14,24 వార్డులలో పర్యటించి 2కోట్ల 91 లక్షల 30 వేల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం,అండర్ డ్రైనేజి పనులకు శంకుస్థాపనలు చేసి,నిర్మాణం పూర్తి అయిన సీసీ రోడ్లను ప్రారంభించారు.అనంతరం వార్డులలోని వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులతో మమేకమై కాలనీలలోని సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను తక్షణమే పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నిధులు ఎక్కువ స్థాయిలో తేవడానికి శత విధాల ప్రయత్నిస్తానని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో తుర్కయాంజల్ మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి,వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్,14 వ వార్డు కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియాల 15వ ర్యాంక్స్ సాధించడం సన్మానం చేసిన తాండవాసులు...



బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం దుంకుడు మోరి తాండ మొగులనుపల్లి గిరిజన బిడ్డ అయినటువంటి సభవాట్ ప్రేమ్ కుమార్ ఆల్ ఇండియా ల 15వ ర్యాంక్స్ సాధించడం పట్ల తాండవాసులు హర్షం వ్యక్తం చేశారు అదిలాబాద్ జిల్లా నుంచి 1 నుండి 12 వరకు నవోదయ సిర్పూర్ కాగజ్ నగర్ నందు విద్యను అభ్యసించి ఇంటిగ్రేటెడ్ కోర్స్ అయినటువంటి ఎంఏ ఎకనామిక్స్ లో హెచ్ సి యు హైదరాబాద్ యూనివర్సిటీలో డిగ్రీని మరియు పీజీ పూర్తి చేసి. జేఎన్యు ఢిల్లీ నందు ఎం ఫిల్ మరియు పీహెచ్డీ పూర్తి చేసి ఇండియన్ ఎకనామిక్స్ సర్వీస్ ఆఫీసర్ ఐఇఎస్ గా సెలెక్ట్ అయినటువంటి ప్రేమ్ కుమార్ తాండవాసులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలొ సుంకియా శ్రీరామ్ రాజు హరిలాల్ రాజు సంగ్య ఘనంగా సన్మానించడం జరిగింది.

# పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత..



మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక) మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో మాజీ ఎం.పి.టి.సి వేణు రావు అల్లుడు సృజన రావు ఇటీవల యాక్సిడెంట్లో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఎం.పి.టి.సి మకిలి దాసు, మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేశవేని కృష్ణ, గూండ్లపెల్లి మాజీ సర్పంచ్ సంపత్, దేశాయిపేట మాజీ సర్పంచ్ రాజేందర్, లక్ష్మణ్, నాగరాజు, అజీమ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి కూతురు అదృశ్యం

### - పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తల్లి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15: తన కూతురు ఆమె కూతురుని తీసుకొని ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయిందని కామారెడ్డి పట్టణానికి చెందిన సిద్ధవ్వ అనే మహిళ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి పట్టణం, భవాని రోడ్ లో నివాసముండే చాట్ల స్వరూప, వయసు 35 సంవత్సరాలు, అను ఆమెకు గత ఆరు సంవత్సరాల కిందట వివాహం జరగగా, వారికి సంయుక్త అనే ఒక కుమార్తె కలదు. భార్యాభర్తల మధ్య గొడవ విషయంలో వేరువేరుగా ఉండటం వల్ల ఆమె కామారెడ్డిలో తల్లి తండ్రులతో కలిసి నివాసం ఉంటుంది. తేదీ 04-12-2024 నాటి రోజున ఉదయం సమయములో చాట్ల స్వరూప, ఆమె తన నాలుగు సంవత్సరాల కూతురుతో కలిసి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎక్కడో వెళ్లిపోయిందని, ఆమె ఆచూకీ గురించి చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద వెతికినా కూడా ఆమె దొరకలేదని, ఆమె తల్లి అయిన సిద్దవ్వ ఇచ్చిన దరఖాస్తు మేరకు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నందు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. ఈమెకు కుడికాలు వంకరగా ఉంటుంది. ఈమె ఆచూకీ తెలిసినవారు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నందు తెలియపరచలేని పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## వ్యవసాయ బావిలో మృతి చెందిన పసికందు లభ్యం



మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక) మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామ శివారులో గల బావిలో అప్పుడే పుట్టిన బాబు పసికందు మృతుదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని తీసి స్థానిక జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. పూర్తి వివరాల కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆత్మీయ బహుజన పలకరింపు యాది సభ

### - స్వర్గీయ డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ సంతాప సభ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 15. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, అయోధ్యాపురం గ్రామానికి చెందిన, విశ్రాంత వైద్యులు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ, ఇటీవల గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్ల బృందం మొదట వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వీరు హోమియోపతి వైద్యులు అయినప్పటికీ, ఈ గిరిజన మేజర్ గూడూరు మండల కేంద్రంలో నిరుపేదల సౌకర్యార్థం, ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించి, నర్సంపేట, వరంగల్, మహబూబాబాద్ జిల్లా కేంద్రాల నుండి ఎండి ఫిజీషియన్, ఎమ్మెస్ సర్జన్ డాక్టర్లను ఒప్పించి, గూడూరు మండల కేంద్రంలోని తను ప్రారంభించిన ఆస్పత్రికి రప్పించి, పలు విధాలైనరోగాల బారిన పడిన రోగులకు చికిత్సను, ఆపరేషన్లను ఎంబిబిఎస్ డాక్టర్లు సైతం చేయని సహాసాలను చేసి, ఎంత కష్టతరమైన ఆపరేషన్స్ అయినా మొక్కవోని ధైర్యంతో, ఇటు రోగుల కుటుంబీకులకు, అటు వైద్యం చేసే వైద్యులకు నేనున్నానంటూ ధైర్యం చెబుతూ, వైద్యం చేయించి, ఎంతో మంది నిరుపేద రోగాలకు, వారి కుటుంబీకులకులతో పాటుగా, పట్టణ ప్రాంతాల కెళ్ళి వైద్యం చేయించుకోవాలని ఆలోచన ఉన్నటువంటి వారిని సైతం ఆకర్షించారు. మన గూడూరు మండల కేంద్రంలోని అన్ని రకాల వ్యాధులకు చికిత్సతో పాటుగా, ఆపరేషన్లు చేసే వెసులుబాటు ఉన్నందున, పట్టణాల హాస్పటల్ లకు వెళ్ళి వైద్యం చేయించుకునే ఇబ్బందులు పడే బాధలు తొలగిపోయినాయనే నమ్మకాన్ని, గూడూరు మండలంతో పాటుగా కేసముద్రం, నెక్కొండ, ఖానాపురం, కొత్తగూడ మండలాల ప్రజలకు సైతం భరోసా కల్పించినటువంటి, హోమియోపతి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ, నిరుపేదలు వైద్యం చేయించుకొని ఆపరేషన్ కు సరిపడా డబ్బులు ఇవ్వకపోయినా, సేవా దృక్పథంతో ఆప్యాయతతో ఆదరించి, అందరి మన్నలను పొందిన ఒక మంచి వైద్యుడు, నేడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరం అని అన్నారు. ఆయన దాదాపు 20 సంవత్సరములు తను స్వయంగా సిరంజి పట్టి వైద్యం, ఆపరేషన్ చేసే అవకాశం లేకపోయినా, ఎమ్మెస్ సర్జన్, ఫిజీషియన్ ఎండిల అండదండలతో, ఎంతో ధైర్యంతో సేవ చేసిన ఇలాంటి వైద్యులు, నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో, చేతి వేళ్లపై లెక్క పెట్టే వారిలో మొదటి వరుసలో, స్వర్గీయ డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ ఉంటారని, సంతాప సభలో పాల్గొన్న నర్సంపేట ఇండియన్ డాక్టర్ల బృందంవారి సేవలను కొనియాడారు. స్వర్గీయ భీమగాని లక్ష్మీనారాయణ వైద్య సేవలోనే కాకుండా, డాక్టర్ జయప్రకాష్ నారాయణ స్థాపించిన లోక్ సత్తా స్వచ్ఛంద సేవా సంస్థలోను, హోమియో వైద్యుల యూనియన్ బాధ్యులుగాను,



అందరికీ అందుబాటులో ఉండి, చురుకుగా పాల్గొని సేవలందించారు. అంతేకాకుండా వీరి కుటుంబంలో ఇద్దరు కుమారులు, కోడండ్లు, నలుగురు కూడా వైద్య సేవనే ఎన్నుకోవడం గమనార్హమని అన్నారు. ఇలాంటి మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి, మన అందరినీ విడిచి వెళ్లి, స్వర్గస్తులు కావడం దురదృష్టకరమని, ఆత్మీయ బహుజన పలకరింపు యాది సభలో పాల్గొన్న వైద్యులందరూ, వారి సేవలను ప్రశంసిస్తూ.. వారి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులందరికీ ఆ భగవంతుడు ఆశీర్వాదాలు ఎల్లవేళలా అండగా ఉండాలని కోరారు.

## అమ్మ దయతోనే శారీరక, మానసిక సమస్యలు దూరం

### - దేవి ఉపాసకులు, బ్రహ్మశ్రీ చెప్పెల హరినాథ శర్మ
### - విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో విశేష పూజలు

డిసెంబర్ 15, కొండపాక,(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం మర్పడగలో శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఆదివారం పౌర్ణమిని పురస్కరించుకొని దేవీనవావరణ హవనం జరిగింది. క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ పర్యవేక్షణలో గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభంకాగా స్థాపిత దేవతా హవనం, నవగ్రహ హవనం, నవావరణ హవనం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరిగాయి. ఈ హవనంలో ల్గొన్న భక్తులకు విజయదుర్గా మాత అనుగ్రహంతో సత్సంకల్పాలు నెరవేరతాయని హరినాథ శర్మ అన్నారు. శారీరక మానసిక సమస్యలు తొలగడానికి, వారి కుటుంబ సభ్యులు ప్రశాంత జీవనం గడుపడానికి అమ్మదయ అవసరమని దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ చెప్పెల హరినాథ శర్మ



పేర్కొన్నారు. మోహన్ కృష్ణ శర్మ, వేదవ్యాస్ వైదిక నిర్వహణలో కార్యక్రమం జరుగగా క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు గట్టు విఠల్, మల్లోజు శ్రీశైలం, దేవసాని మల్లేశం, లగిశెట్టి రాజు, చీకోటి రాజేంద్రప్రసాద్, మర్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్షేత్రానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ అందచేశారు.

## కార్మికుల సంక్షేమం - సంస్థ పురోభివృద్ధి ఐఎన్టియుసి తోనే సాధ్యం..

### - జనక్ ప్రసాద్

నస్పూర్, డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక): స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన ఐఎన్టియుసి సర్వసభ్య సమావేశానికి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా "తెలంగాణ ప్రభుత్వ కనీస వేతన మండలి ఛైర్మన్" జనక్ ప్రసాద్ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు సింగరేణిలో గుర్తింపు సంఘం ఉత్సవ విగ్రహంలా మారిందని వీరు కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా సంస్థ అభివృద్ధి కార్మికుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఐఎన్టియుసి పై విమర్శలు చేస్తున్నారని దీనిని ప్రతి నాయకుడు కార్యకర్త తిప్పి కొట్టాలని మనం తెలంగాణ ప్రభుత్వ సహకారంతో కార్మికవర్గానికి చేసిన పనులను గనులు డిపార్ట్మెంట్ల పై ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో సింగరేణి సంస్థని ఇతర పారిశ్రామిక రంగంలో కూడా పెట్టుబడులు పెట్టించి విస్తరింపజేసే విధంగా కృషి చేస్తామని అలాగే కార్మికుల సొంతింటి కలను నెరవేర్చడం కోసం పెర్క్స్ పై ఇన్కామ్ టాక్స్ రద్దు కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపొందించిది ఐఎన్టియుసి బాధ్యత అని హామీ ఇచ్చారు. సింగరేణి మొత్తంలో కార్మికులు ఎక్కువ ఉన్న శ్రీరాంపూర్ డివిజన్ గెలిస్తేనే రాబోయే కాలంలో మనకు గుర్తింపు హోదా లభిస్తుందని దాని కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతన మండలి సభ్యులు నరసింహ రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు కళవేణ శ్యామ్, గరిగే స్వామి, తిరుపతి, రాజు, ఐరెడ్డి తిరుపతి రెడ్డి, ఎల్ శ్రీనివాస్, భీమ్ రవి, మారపెల్లి బాబు, తోకల వెంకట స్వామి, కారుకూరి మనోజ్, ఏరియా నాయకులు గణపతి, మహేష్, వెంగల కుమారస్వామి, చందుమోహన్, సంతోష్, మెండె వెంకటి, రాకేష్ రెడ్డి, అన్ని గనుల ఫిట్ కార్యదర్శులు ఏరియా నాయకులు పాల్గొన్నారు.

## మల్లన్నకు మిశ్రమ వెండి చెంబు బహుకరణ

కొమురవెల్లి, డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక): ప్రముఖ శైవక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు ఆదివారం దేవాలయానికి విచ్చేసిన భక్తుడు వేణుగోపాల్ ఆయన సతీమణి ధరణి దంపతులు స్వామివారికి మిశ్రమ వెండి చెంబును బహుకరించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ కు చెందిన వారు మాట్లాడుతూ తమ ఇష్టదైవమైన మల్లన్నకు 000-428 గ్రాముల మిశ్రమ వెండి చెంబు సమర్పించడం తమ అదృష్టం అని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు, జూనియర్ అసిస్టెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రిని కలిసిన కలెక్టర్...

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గమని హరిత మినర్వా హోటల్ లో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. కేంద్ర మంత్రి జిల్లాలోని ఒక వివాహ విందులో పాల్గొనడానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎసిపి మధు తదితరులు హాజరయ్యారు.



## చేర్యాల గౌతమి హాస్టల్‌ను అధికారులు సందర్శించాలి

చేర్యాల, డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక): చేర్యాల పట్టణంలో ఉన్న గౌతమి ఎడ్యుకేషనల్ సొసైటీ పేరున నడుస్తున్న గౌతమి హాస్టల్ను అధికారులు సందర్శించాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ కోరారు. భారత విద్యార్థి ఫెడరేషన్ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌతమి హాస్టల్లో నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించడంలేదని మౌలిక వసతులు లేక విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. హాస్టల్లో విద్యార్థులకు వసతులు కల్పించడంలో నిర్వాహకులు విఫలం అయ్యారని ప్రభుత్వ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన



చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజు, అఖిల్, రంజిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట త్యాగాల చరిత్రగల పార్టీ సిపిఐ


చేర్యాల, డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక): పోరాటాలు, త్యాగాల చరిత్రగల పార్టీ సిపిఐ అని సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆకునూరు గ్రామంలో సిపిఐ సభ్యత్వ నమోదు పునరుద్ధరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. 1925లో ఆవిర్భవించిన పార్టీ తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రధాన భూమిక పోషించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులు కార్పోరేట్ శక్తులకు దాసోహం అయిందని విమర్శించారు. ప్రజలకు ఎన్నికల్లో డబ్బులు వెదజల్లి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరికి మెరుగైన విద్య వైద్యం ఉపాధి అందాలంటే పేదల రాజ్యం రావాలని అది కమ్యూనిస్టులకే సాధ్యమని అన్నారు. ఈ నెల 26న సిపిఐ పార్టీ ఉద్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర అశోక్, కడారి రాజు, బోయిని మల్లేశం, అమరకొండ



నరసింహులు, నీల కనకయ్య, జక్కు బాలకిషన్, కోయినేని మల్లయ్య, బాలరాజు, కృష్ణమూర్తి, రమేష్, మల్లయ్య, నరసయ్య, రాజు, కుమార్, రత్నం, మల్లేశం, శేఖర్ యాదవ్, రాజిరెడ్డి, పోశెట్టి, సంజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైన్ వాటర్ ప్రాజెక్ట్ స్టూడియో పంచతంత్ర బృందాల విస్తృత పర్యటన

### - జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చొరవతో రైన్ వాటర్ ప్రాజెక్ట్ బృందం మరియు స్టూడియో పంచతంత్ర బృందం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా బృందాలు ముందుగా కిన్నెరసాని అభయారణ్యం ను సందర్శించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సభ్యులకు కిన్నెరసాని లో ప్రత్యేకతల గురించి పర్యాటక రంగం అభివృద్ధి కోసం చేపడుతున్న పనులు మరియు తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. అనంతరం కిన్నెరసాని ప్రాజెక్ట్ లో బోటు లో ప్రయాణించి ఆనంద ద్వీపంను సందర్శించారు. డ్రోన్ కెమెరా ద్వారా కిన్నెరసాని అభయారణ్యం అందాలను బృంద సభ్యులు వీక్షించారు. జింకల పార్కు, ప్రాజెక్ట్, బాతుల పార్క్ ను పరిశీలించారు.అనంతరం కిన్నెరసాని ప్రాజెక్ట్ కేటీపీఎస్ కుడి కాలువలో పుట్టి ప్రయాణం ను ప్రారంభించారు.అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శించుకుని ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. తదుపరి గోదావరి ఘాట్ ను సందర్శించారు. అనంతరం భద్రాచలం ఐటీడీఏ పరిధిలో నిర్మిస్తున్నటువంటి గిరిజన మ్యూజియం ను సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, గిరిజనులు ఉపయోగించే వస్తువులు మరియు గిరిజనుల ప్రత్యేక వంటకాల గురించి బృందాలకు కలెక్టర్ వివరించారు. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల రామాలయం మరియు నార చీరల ప్రాంతం సందర్శించి అక్కడి స్థల పురాణం మరియు ప్రత్యేకతలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుజ్జిగుప్ప నారాయణరావుపేట గ్రామంలో బృంద సభ్యులు పర్యటించారు. అక్కడ పాతకాలం ఇళ్లను పరిశీలించి,కోయ భాష, గిరిజన సాంస్కృతి, కొమ్ము డాన్స్ మరియు వెదురుతో చేసిన కళాకృతుల గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.నారాయణరావుపేటలోపర్యాటకరంగా అభివృద్ధిలో భాగంగా పర్యాటకులు గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకునేందుకు వీలుగా పర్యాటకులు బస చేయడానికి వెదురుతో నిర్మిస్తున్నటువంటి ఇళ్లను మరియు కోయ సంస్కృతి సాంప్రదాయాలు తెలియపరిచేలా చేపడుతున్న నిర్మాణాల గురించి బృంద సభ్యులకు అధికారులు వివరించారు. స్థానిక గిరిజనులతో ముచ్చటించి పర్యాటకరంగా తమ గ్రామం ఎలా అభివృద్ధి చేసుకోవాలో పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన సభకు బయలు దేరిన మాలలు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 15 సూర్యాపేట జిల్లా,హుజూర్ నగర్ నియోజకవర్గం మాల కుటుంబ సభ్యులు నియోజక వర్గ అధ్యక్షులు దగ్గుపాటి బాబురావు ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించి హలో మాల ఛలో గుంటూరుమాలల సింహగర్జన కి ఆదివారం హుజూర్ నగర్ నియోజకవర్గ 7 మండలాలు 2 మున్సిపాలిటీ నుంచి 14 వెహికల్ లో మాల కుటుంబ సభ్యులు బయలుదేరడం జరిగింది కదం తొక్కిన మాల సింహాలు నడవర మాల నడుము కట్టర మాల అంటున్న మాల సింహాలు గుంటూరు సభను విజయవంతం చేసుకుందాం అంటూ బయల్దేరారు ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కామల్ల రాజా, కోల్లపూడి కళ్యాణ్, ఉండేటి నగేష్, గొబ్బె రాము, ఇట్టి మల్ల వినోద్, కోల్లపూడి ప్రవీణ్,ఉదరి రంజిత్,ఉండేటి బాబు,పాశం రాము,ఉండేటి ప్రవీణ్,కోల్లపూడి సాగర్,మాదుగుల దశరథ్,పత్తిపాటి రాజు, బొల్లెద్దు అంబేద్కర్, బయలుదేరడం జరిగింది.

# సమైక్యతతో సాధించలేనిది ఏదీ లేదు...



చేర్యాల, డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక): సమైక్యతతో అన్నీ సాధించవచ్చునని చేర్యాల పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద గల ఔచర్ల నరసింహులు వ్యవసాయ క్షేత్రంలో 1989-1990 పదవ తరగతి విద్యార్థులు దీర్ఘకాలం తర్వాత కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం విషయంలో ప్రణాళిక వేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎవరి పనిలో వారు నిమగ్నమై ఉన్న క్రమములో పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ ఇలాంటి కార్యక్రమాలను చేయడం వల్ల మానసికంగా దృఢంగా తయారవుతామని అన్నారు. ఈ సందర్భంగా తాము పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని మార్చిలో నిర్వహించే విషయంలో ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 35 సంవత్సరాల క్రితం తమ యొక్క పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని మానసిక ఆనందాన్ని పొందామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాదాపు 40 మంది పాల్గొన్నారు.

# మా రవిచంద్ర మంచోడు... దేవుడు..





## - ఇనుగుర్తి ప్రజలతో హనుమంతరావు ముచ్చట్లు

మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 15( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఎం.కె కళ్యాణ మండపాన్ని ఆదివారం ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంతరావు, విశాఖపట్నం మాజీ ఎమ్మెల్యే గంట శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు వద్ది రాజ్ రవిచంద్ర, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, పాల్గొని ప్రారంభోత్సవ చేశారు అనంతరం కార్యక్రమం శాఖ రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజ్ రవిచంద్ర స్వగ్రామంలో ఇనుగుర్తి నివాసంలో కార్యక్రమానికి వచ్చినటువంటి నాయకులు వీఐపీలు కొరకు ప్రత్యేక విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. వద్దిరాజు రవిచంద్ర నివాసం సమీపంలో ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆ ప్రజలతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంతరావు ప్రజలతో తన అదునైన చురకలతో చమత్కార మాటలతో కాస్త మాట మంతి జరిపారు. మీ ఎంపీ రవిచంద్ర ఎలాంటి వారు అని ప్రజలను అడగగా దానికి ప్రజలు రవిచంద్ర మంచోడు సద్గుణాల వాడు మాకు దేవుడు నాయనా అని హనుమంతరావుకు అంతే చమత్కారంగా ప్రజలు సమాధానమివ్వడంతో హనుమంతరావు తో పాటు అక్కడ ఉన్న ఆరంతా కాస్త నవ్వు ముఖాలతో చమత్కారంగా కనిపించాయి.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## - విద్యార్థులు సేవాభావం కలిగి ఉండాలి.. పాఠశాల వ్యవస్థాపకులు పూజారి సాంబయ్య


హుజురాబాద్ డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక)శ్రీ సరస్వతి శిశు మందిర్ జమ్మికుంట పాఠశాలలో 1985 1986 విద్యా సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు తన చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం అనే కార్యక్రమం నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ వ్యవస్థాపక ప్రధాన చార్యులు పూజారి సాంబయ్య మరియు విద్యారణ ఆవాస గురుకుల విద్యాలయం సమితి అధ్యక్షులు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విద్యాపీఠ కార్యదర్శి తేల రాజమౌళి మాట్లాడుతూ మన విద్యార్థులు దేశ విదేశాల్లో స్థిరపడ్డారని వాళ్లు సేవా భావంతో మన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడే విధంగా పనిచేస్తున్నారని , అలాంటి పూర్వ విద్యార్థులు మన విద్యాసంస్థలు కాపాడే విధంగా కృషి చేస్తున్నారని పై వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి ,ఆకుల రాజేందర్ ప్రపంచకారిణి అధ్యక్ష కార్యదర్శులు శీలం శ్రీనివాస్ , దాసరి రవీందర్ , కమిటీ సభ్యులు కేతుపల్లి మాధవరెడ్డి, బాదం రమేష్,



బుర్ర శివయ్య, మంతెన శ్రీమన్నారాయణ, శీల జయప్రకాష్, గర్రెపల్లి నిరుపమ పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ మరియు ఆచార్యులు పూర్వ విద్యార్థులు పుల్లూరు శ్రీనివాస్, బొల్లం మనోహర్, అయితే చంద్రమౌళి, కెవివి వరప్రసాద్, చెట్ల కిరణ్, కంశెట్టి రమేష్, పొన్నగంటి రమ, భూపతి చంద్రకళ మరియు అనేక మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ మేరు సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15: కామారెడ్డి జిల్లా మేరు సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులు గా గట్ల భాను, ప్రధాన కార్యదర్శి గా పెండ్యాల దేవేందర్, కోశాధికారి గా గట్ల బాలు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేరు సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామమన్నారు.



# జాతర మహోత్సవంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్



మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక) భీమారం మండలం రాగోజిపేట గ్రామంలోని శ్రీ దొంగ మల్లన్న స్వామి వారి జాతర మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, గ్రామ ప్రజలు డప్పు చప్పులతో ఆది శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి స్వయాన బోనమెత్తి బోనాన్ని సమర్పించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ చైర్మెన్ మాదం వినోద్, మండల అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు, సీనియర్ నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల సలహా మండలి నియామకాన్ని పునః సమీక్షించాలి

## -సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా కనీస వేతనాల సలహా మండలిని నియమిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 21ని పునః సమీక్షించాలని సిఐటియు సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా కనీస వేతనాల సలహా మండలిని నియమిస్తూ ఆ జీవోలో ఐదుగురు కార్మిక సంఘాల తరఫున, ఐదుగురు యాజమాన్యాల తరఫున, ఇద్దరు స్వతంత్రుల తరపున మొత్తం పన్నెండు మంది అభ్యర్థులతో కమిటీ వేసిందని ఈ కమిటీలో ఐఎన్టియుసి ఏఐటియుసి కార్మిక సంఘాలకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించి మిగతా కార్మిక సంఘాలను విస్మరించి కమిటీ వేయడం దుర్మార్గమైన చర్యని అన్నారు. కేంద్ర కార్మిక సంఘంగా కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను, కార్మికుల హక్కుల రక్షణ కోసం అనేక పోరాటాలను నిర్వహిస్తున్న సిఐటియు కార్మిక సంఘంనకు, ఇతర కార్మిక సంఘాలకు కమిటిలో చోటు కల్పించకుండా కమిటీ వేయడాన్ని సిఐటియు తరఫున నిరసన తెలియజేస్తున్నామని అన్నారు. కార్మికుల హక్కుల సాధనకోసం దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ రంగాలలో కనీస వేతనాల సవరణ చేయాలని అనేక సంవత్సరాలుగా సిఐటియు పోరాటం చేస్తున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడు దఫాలుగా కనీస వేతనాల సలహా మండలి నియామకంలో సిఐటియుకు ప్రాతినిధ్యం వుండేదని అన్నారు. కనీస వేతనాల సమస్యపట్ల, కార్మికుల సంక్షేమంపట్ల గత ప్రభుత్వమైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా యజమానులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని, ఈ చర్యను బట్టి అర్థమవుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల పట్ల కార్మిక సంఘాల పట్ల వారి వైఖరిని మార్చుకొని సరిదిద్దు కోవాలని లేనిపక్షంలో భవిష్యత్తులో కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించినారు.

# ఆశా వర్కర్ల బస్సు జాతాను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు...

ముస్తాబాద్ డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల ఆశా వర్కర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్ల బస్సు జాతాను విజయవంతం చేయాలని మండల కేంద్రంలో రాజీవ్ చౌకు వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 15 నుంచి 31 వరకు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బస్సు జతాన్ చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లపై నిర్లక్ష్యం చేస్తూ గత ప్రభుత్వం లోఆశ వర్కర్లను చిన్నచూపు చూచిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి ఆశల సమస్యలు పరిష్కరించడం లేదని మండిపడ్డారు ఆశాలకు ఫిక్స్ వేతనం 18 వేలు ఈఎస్ఐ పీఎఫ్ ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కరించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక)వరంగల్ నగరంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఆదివారం ప్రారంభమైన గ్రూప్ 2 మొదటి, రెండవ పేపర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. టిజిపిఎస్సి ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. వరంగల్లోని రెడ్డిపాలెం ఇంఫాంట్ జీసస్ పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్నీ కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణ గదులను, వైద్య ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు పరిశీలించారు. పరీక్ష సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారుటీటీడీ కళ్యాణ మంటపం పక్కన గల అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం జరిగినగ్రూప్ 2 పరీక్ష మొదటి పేపర్ కు ఉదయం 11,310 అభ్యర్థులకు గాను 5,275 మంది 46.64 శాతం హాజరు, 6,035 మంది అభ్యర్థులు గైర్హాజరు, మధ్యాహ్నం గ్రూప్ 2 రెండవ పరీక్షకు 11,310 మంది అభ్యర్థులకు గాను 5,245 మంది 46.37 శాతం అభ్యర్థులు హాజరు, 6,065 అభ్యర్థులు గైరుహాజరైనారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, పరీక్షల రీజినల్ కో..ఆర్డినేటర్ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వప్రసాద్, పరీక్షల కేంద్ర పర్యవేక్షకులు తదితరులు ఉన్నారు.

# మా అనాథ వృద్ధాశ్రమంలో అల్పాహారం ఆహారం అందించిన బెజవాడ కల్పన మాలకొండయ్య శ్రీదేవి మాధవరావు దంపతులు..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 15) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బెజవాడ కల్పన మాల కొండయ్య శ్రీదేవి మాధవరావు ల మనవడి పుట్టినరోజు సందర్భంగా మా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం తోపాటు భోజనాన్ని అందించారు వృద్ధుల యొక్క ఆశీస్సులతో మా యొక్క మనవడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండేలా ఈ వృద్ధుల ఆశీర్వాదం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు అన్నారు ఈ కార్యక్రమంలో మా అనాథ వ్యవస్థాపకులు మల్లు గారి నర్సయ్య గౌడ్ తదితరులు ఉన్నారు



# కనుకుల మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి మృతి

సుల్తానాబాద్, డిసెంబర్-15 (తెలంగాణ పత్రిక):సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామం మాజీ సర్పంచ్ కసిరెడ్డి నారాయణ రెడ్డి గుండెపోటుతో మరణించారు. నారాయణ రెడ్డి కనుకుల గ్రామ సర్పంచిగా 1976 సంవత్సరం నుండి 1986 సంవత్సరం వరకు పది సంవత్సరాలు రెండు పర్యాయాలుగా గ్రామానికి చాలా సేవలందించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని స్వర్గలోక ప్రాప్తి పొందాలని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



# విదేశాల్లో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నేటి తరం ఉద్యోగులకు హొటల్ మేనేజ్మెంట్ కోర్సులు అవసరం

## -బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 15 విదేశాల్లో ఉద్యోగాలకోసం ఎదురుచూస్తున్న నేటి తరం నిరుద్యోగులకు హొటల్ మేనేజ్మెంట్లో ని ఉద్యోగులకు హొటల్ మేనేజ్మెంట్ లోని పలు కోర్సులు ఎంతో ఉపయోగమని మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గంగస్థాన్-1 లోని యు వి హొటల్ మేనేజ్మెంట్ ఆఫ్ కాలేజ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....చైనా లాంటి పెద్ద దేశాలు వివిధ వ్యాపార వాణిజ్య సమూహాలతో పాటు హొటళ్లకు కూడా అంతే ప్రత్యేక స్థానం కల్పిస్తారని,అందుకే అక్కడ హొటళ్లకు ఆదరణ ఎక్కువగా ఉంటుందన్నారు. హొటల్ మేనేజ్మెంట్ కోర్సులు పూర్తి చేసిన వారు విదేశాలతో పాటు మనదేశంలో కూడా స్వతహాగా హొటల్లో నెలకొల్పి ఆహార ప్రియులను ఆకర్షిస్తున్నారన్నారు. హొటల్ మేనేజ్మెంట్ కోర్సులు ఇదివరకు హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలకే పరిమితమై ఉండేదని, కానీ ప్రస్తుతం నిజామాబాద్ నగరంకు కూడా ఇక్కడున్న నిరుద్యోగులకు హొటల్ మేనేజ్మెంట్ కోర్సులను అందివ్వడానికి నిర్వాహకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. యు వి కాలేజ్ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్ నిర్వాహకుడు సుజన్ కుమార్ భవిష్యత్తులో హొటల్ మేనేజ్మెంట్ ఆఫ్ కాలేజీ రంగంలో మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.అలాగే ఇందులో చదివే విద్యార్థులు ఆయా కోర్సులను శ్రద్ధగా నేర్చుకుని కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హుందాన్, డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఏసిపి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక): ఽంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని ఆదివారం సిద్దిపేట మినర్వ హొటల్ వద్ద సిద్దిపేట ఎసిపి జి.మధు మర్యాద పూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు. ఈసందర్భంగా పోలీస్ శాఖ పరమైన అంశాలను చర్చించినట్లు సమాచారం.



# బిజెపి నూతన శ్రేణుల బూత్ అధ్యక్షుల నియమకం

గంగాధర తెలంగాణ పత్రిక డిసెంబర్ 15బీగంగాధర మండలం గట్టుభూత్కర్ గ్రామం లో నూతన బూత్ అధ్యక్షులు లను ఎన్నుకోవడం జరిగింది 46వ బూత్ అధ్యక్షులు. బోలబత్తినిశ్యామ్47వబూత్అధ్యక్షులుకోక్కులశ్రీధర్48వబూత్అధ్యక్షులు కాంపెల్లి తిరుపతి 49వ బూత్ అధ్యక్షులు గుండా సాయి కూమార్ లను నూతన బూత్ అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వాసు రెడ్డి, చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ పెరుక శ్రావణ్ , మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్ , శక్తి కేంద్ర ఇంచార్జీ జాతరకొండ మహేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహ ఏర్పాటు కోసం మహనీయుల విగ్రహాల ఏర్పాటు కమిటీ, హైందవ సోదరుల ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, డాక్టర్ నరేష్ బాబు, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పురోహితులు రాజశేఖర శర్మ తదితరులు మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ ఉప ప్రధానిగా దేశానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడిగా స్వాతంత్ర అనంతరం హైదరాబాద్, జునాగడ్ లాంటి సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి కృషిచేసిన గొప్ప మహనీయుడని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రహీం, నాయకులు నాయిని యాదగిరి, సుభాష్ చంద్రబోస్, శీర్ల మల్లేష్, ఉప్పల మధు, బుక్క రమేష్, ఉప్పల ప్రవీణ్, బాలా కుమార్ సుంకరి, రమణ, పాత రాజు, జంగం రమేష్, కుడిక్యాల రాములు, అరవింద్, సురేష్, మహేష్, రాజేశం, డాక్టర్ సాయినాథ్, టీచర్ మల్లికార్జున్, వివిధ పార్టీల నాయకులు, హైందవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సాహితీ సేవా పురస్కారం అందుకున్న పేట వాసి డా. పోతుగంటి వీరాచారి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక ): ఆంధ్ర ప్రదేశ్ లోని కర్నూలు జిల్లా మంత్రాలయంలో ఆదివారం పరిమళ విద్యా నికేతన్ లో 142 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు, 32 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీశ్రీ కళావేదిక తెలుగు సంస్కృతి సామాజిక సేవా సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో తెలుగు భాష ఔన్నత్యాన్ని విశిష్టతను ప్రతిబింబించేలా తెలుగు భాష వికాసానికి దోహదపడే సాహిత్య సదస్సును కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమంలోసూర్యాపేట పట్టణానికి చెందికవి,రచయిత,సామాజిక కార్యకర్త డా. పోతుగంటి వీరాచారి పాల్గొని కవిత గానం చేశారు.ఈ కార్యక్రమంలో వీరాచారిని, అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి ల చేతుల మీదుగా జాతీయ సాహితీ సేవా పురస్కార పత్రాన్ని అందజేసి ఘనంగా శాలువతో సత్కరించి మెమోటో ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కమిటీ అధ్యక్షురాలు నాగ జ్యోతి, సువర్ణ జోషి, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష అభియాన్ నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన డిటిఎఫ్

## -ఐదు వేయిల ఆర్థిక సహాయం అందజేసిన డిటిఎఫ్ నేతలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లాలోని కలెక్టరేట్ వద్ద కొనసాగుతున్న సమగ్ర శిక్ష అభియాన్ చెందిన కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమ్మెకు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కార్యవర్గం ఆదివారం సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఐదు వేయిల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. సమస్యల పరిష్కారంలో ఏ సమస్య అయినా పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయని జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి కిష్టయ్య, బాకీ చంద్ర భాను, బాధ్యులు నర్సింలు, రాములు ధర్నాకు హాజరై ప్రభుత్వము వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని డిటిఎఫ్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పిన విధంగా రాజ్యాంగంలో చూపిన విధంగా ప్రతి ఒక్క వ్యక్తికి సమాన పనికి సమాన హక్కులు కల్పించాలని బాకీ చంద్ర భాను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిపాలన తెస్తా అన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వీరి యొక్క న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు వారి యొక్క విధులకు హాజరు కావలసినటువంటి అవసరం ఉన్నందున వాళ్ళ కోరికలను తీర్చవలసినటువంటి అవసరం ప్రభుత్వంకు ఉందని డిటిఎఫ్ ప్రతినిధులందరూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా పాలన సక్రమంగా నిర్వహించాలంటే అందరి యొక్క పాత్ర అవసరం ఉంటుందని, వారి స్థానాల్లో ఎటువంటి ఇతర సిబ్బందిని పెట్టకుండా వారి న్యాయమైన కోరికలను పరిష్కరించాలని డిటిఎఫ్ నేతలు డిమాండ్ చేశారు.



# మిత్రుని కుటుంబానికి ఆపన్నహస్తం అందించిన తోటి స్నేహితులు


పాలకుర్తి,డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కన్నెబోయిన రమేష్ ఇటీవల అనారోగ్యానికి గురై, మరణించగా ఆ విషయం తెలుసుకున్న2001-2002 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన మిత్రులందరూ కలసి 61, వేల 301 రూపాయలు జమ చేసి ,వారి కూతురు పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో పిక్స్ డిపాజిట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.భవిష్యత్తులో కూడా మన పదవ తరగతి మిత్రులకు ఎలాంటి సంఘటనలు జరిగిన ఆదుకోవడంలో బ్యాచ్ ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కత్తుల రామ చందర్ యాదవ్, దుంపల సంపత్. చిలుకమారి శ్రీధర్ చిదురాల రాజు,ఎండి, రహేమాన్ జిట్టబోయిన సంతోష్,గుంటిపల్లి గోవర్ధన్రేగుల పర్శరాములు,పోగు గోపి ఎండి, రహీమ్,ఎండి, తాహిర్ మిత్రులు పాల్గొన్నారు.



# మహాకవుల క్షేత్రాలు దర్శనీయ ప్రదేశాలు

## -తెలుగు విశ్వవిద్యాలయం కు పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలె
## -సబ్బని లక్ష్మినారాయణ పాలకుర్తి,

డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక):మహాకవులు పాల్కురికి సోమన, బమ్మెర పోతనల జన్మస్థలాలు ప్రముఖ దర్శనీయ స్థలాలుగా మారనున్నాయని కరీంనగర్ కు చెందిన ప్రఖ్యాత కవి, శరత్ సాహితీ కళా స్రవంతి అధ్యక్షుడు సబ్బని లక్ష్మినారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన పాలకుర్తి సోమేశ్వరాలయంలో పూజలు చేసిన అనంతరం పాల్కురికి సోమనాథుని స్మృతి వనం, బమ్మెర పోతనామాత్యుని సమాధి, గూడూరు శాసనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయంకు తెలంగాణ ఆదికవి, తొలి తెలుగు స్వతంత్ర కవి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లక్ష్మినారాయణ వెంట అర్చకులు అనిల్ శివాచార్య, సోమనాథ కళా పీఠం బాధ్యులు రాపోలు సత్యనారాయణ, మేరుగు మధుసూదన్, గూడూరు లెనిన్, కుటుంబ సభ్యులు వంశీకృష్ణ తదితరులు ఉన్నారు.



# ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

## -భూక్య జంపన్న ఆధ్వర్యం లోజిల్లా అందత్వ నివారణ సంస్థ,
## -ఫీనిక్స్ జంపన్న చారిటబుల్ ట్రస్ట్,
## ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం.

ఏటూరునాగారం (ములుగు) డిసెంబర్15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:శంకర కంటి ఆసుపత్రి,జిల్లా అందత్వ నివారణ సంస్థ ఫీనిక్స్. జంపన్న చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ములుగు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరంను మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరంకు కొత్తగూడ గంగారం మండలాల గ్రామాల నుండి 300 మంది హాజరయ్యారు.ఈ శిబిరా నికి పెద్దఎత్తున వృద్ధులు వచ్చి వైద్య పరీక్షలు చేయించు కున్నారు.ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చూపు, ఇతర సంబంధిత సమస్యల తో బాధపడుతున్న 100 మందికి గాను అందులో 77 మంది ని సర్జరీ నిమిత్తం, ఉచిత ఆపరేషన్ కోసం హైదరాబాదులోని నానక్ రామ్ గూడా ,లోగల శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులలో పంపించారు. ఈయొక్క వైద్య శిబిరం విజయవంతం కు పూర్తి సాయ సహకారాలు అందించిన మండల నాయకులకు ప్రజలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జంపన్న చారిటబుల్ ట్రస్ట్ మెంబెర్ జంపన్న మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాసేవే మా లక్ష్యం అని ఈ సందర్భంగా అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం ను ములుగు నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాలలో నిర్వహించినట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు,గంగారాం మండల అధ్యక్షులు ఈర్ప సూరన్న,మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ నాయక్, మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ సంతోష రాణి వెంకటేష్, సాదిరెడ్డి పెల్లి ఎంపిటిసి ననబోతుల స్వప్న లింగన్న యాదవ్ మొంద్రాయి గూడెం బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బంగారి నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్అండ్ఆర్ కాలనీ ఎర్రవల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా గజ్వేల్ పట్టణం పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ ఎర్రవల్లిలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. గ్రామ సెక్రటరీతో పాటు ఎర్రవల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు మన్నెం రాజశేఖర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి . ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఇండ్లు లేని ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఈ సర్వే నిర్వహించిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తుందని పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. పేదలకు ఇళ్లను సమకూర్చేందుకు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# తొలి రోజు గ్రూప్ 2 పరీక్షకు హాజరు సగానికి తక్కువే..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 15 గ్రూప్-2 పరీక్షలు ఆదివారం ప్రారంభం కాగా.. కనీసం సగం మంది అభ్యర్థులు కూడా హాజరు కాలేదు. మొత్తం 19,855 మంది దరఖాస్తు చేసుకోగా.. ఉదయం జరిగిన పరీక్షకు జిల్లాలో 9,070 మంది హాజరు కాగా.. 10,785 మంది గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం 9,020 మంది పరీక్ష రాయగా.. 10,835 మంది గైర్హాజరయ్యారు.



# ఐపీఎస్ పాఠశాలలో పల్లె దంత సేవా కార్యక్రమం..





### -ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్.

సుల్తానాబాద్, డిసెంబర్-15 (తెలంగాణ పత్రిక): మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఉండాలంటే తరచూ దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్,జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉదయం సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సుల్తానాబాద్ లయన్స్ క్లబ్, తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ ఆధ్వర్యంలో పల్లె దంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ పల్లె దంత సేవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, విద్యార్థులు దంత పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జీవితంలో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులకు చిరుతిళ్ళ అలవాట్లు అధికంగా ఉంటాయి కాబట్టి తల్లిదండ్రులు దంతాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే నోటి వ్యాధులు తలెత్తకుండా ఉండాలంటే తరచు దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన మణిదీప్ ఈ పాఠశాలను ఎంపిక చేసుకుని ఇక్కడ పల్లె దంత సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో టి డి ఎస్ ఏ ఉపాధ్యక్షురాలు డాక్టర్ శ్రీజ గజవెల్లి, లయన్స్ క్లబ్ సభ్యులు జూలూరి అశోక్, పిట్టల వెంకటేశం, పూసాల సాంబమూర్తి, దీకొండ భూమేష్, నోముల వేణుగోపాల్, నాగమల్ల ప్రశాంత్ కుమార్, పల్ల అనిల్ కుమార్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ టెస్ట్ కు అన్యూహ్య స్పందన

### -అధిక సంఖ్యలో పాల్గొన్న నస్పూర్ వాసులు



నస్పూర్, డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక) శ్రీనివాస రామానుజన్సవలుచాలావిశిష్టమైనవనిచేసినకృషిచానాచారిత్రాత్మకవై నదని, మరవలేనిదని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. శ్రీనివాస రామానుజన్ స్మారకార్థం నిర్వహించినటువంటి అల్ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్ 2024 నిర్వహణ ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి భారతదేశ గర్భించదగ్గ శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామానుజన్ చిన్నతనం నుండే గణిత శాస్త్రంపట్ల శ్రద్ధ చూపెడుతూ గణిత శాస్త్రంలో అనేక విషయాలను కనుగొని గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని రచించారని వారి సేవలను కొనియాడారు. ప్రతి విద్యార్థి రామానుజన్ వలే కృషిచేసి వారి మార్గాన్ని అనుసరించి గణితంలో అద్భుతాలు సృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగి ఆదర్శంగా నిలవాలని చెప్పారు. ఈ విధంగా రామానుజన్ విశిష్టతను విద్యార్థులు తెలపడానికై గణిత శాస్త్రంలో పట్టు సాధించే సాదింప చేయడానికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వారి వారు చేసిన సేవలు తెలపడానికై జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ 2024 ను చాలా అట్టహాసంగా తెలంగాణ మహారాష్ట్రలో అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వివిధ పాఠశాలల కు చెందినటువంటి 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది అని చెప్పారు. మంచిర్యాల జిల్లా కేంద్రం తో పాటు లక్షెట్టిపేట్, చెన్నూరు లలో నిర్వహింపబడినటువంటి ఈ పరీక్షలో సుమారు 1840 విద్యార్థులు పాల్గొని వారు ప్రతిభను చాటారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షకు సుమారు 15809 మంది విద్యార్థులు హాజరై మరియు ప్రతిభను చాటానని చెప్పారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించినటువంటి విద్యాసంస్థల ప్రతినిధులకు మరియు విద్యార్థులకు పేరుపేరునా వారు ధన్యవాదాలు తెలియజేశారు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 22వ తేదీన అతిథిల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చాలా గొప్పగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పరీక్ష నిర్వహించిన తీరు చాలా ఆదర్శనీయంగా ఉన్నదని ప్రశ్నలు చాలా చాకచక్యంగా అడిగారని విద్యార్థులు యజమాన్యాన్ని ప్రశంసించారు. నిర్వహణ చాలా బానిర్వహణ విచ్చేసినటువంటి తల్లిదండ్రులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వివిధపాఠశాలల యజమాన్యాలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్యోఖిలాషులు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యాసంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

### -సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపు




హన్మకొండ జిల్లాప్రతినిధిడిసెంబర్15(తెలంగాణపత్రిక)మతోన్మాద శక్తుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య పిలుపునిచ్చారు సిపిఎం హనుమకొండ జిల్లా 2 వ మహాసభలు రెండో రోజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్పు వేయడం కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని ఆ ప్రయత్నాలను ప్రజలు అడ్డుకోవాలని కోరారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని పార్లమెంటులో బిల్లును ప్రవేశ పెట్టడం కోసం బిజెపి ప్రయత్నం చేస్తుందని దీన్ని వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు దేశంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో మైనార్టీల మీద పెద్ద ఎత్తున దాడులు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. తినే తిండి కట్టే బట్ట కూడా తను చెప్పిన విధంగానే ఉండాలని మతోన్మాద శక్తులు దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతూ ప్రజా సంపదను లూటీ చేస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం సిపిఎం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుందని ప్రజలు కూడా ఆ రకంగా తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాల సవరణ చేసి కనీస వేతనాలు పని భద్రతా లేకుండా చేస్తున్నాడని నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతు చట్టాలని వెనక్కి తీసుకుంటామని దేశ ప్రజల సాక్షిగా చెప్పిన ప్రధానమంత్రిని వాటిని తిరిగి అమలు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని రైతులకు గిట్టుబాటు ధర స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని నాగయ్య డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా నాయకులు గాదె ప్రభాకర్ రెడ్డి సారంపల్లి వాసుదేవ రెడ్డి బోట్ల చక్రపాణి రాగుల రమేష్ గుమ్మడి రాజుల రాములు యం చుక్కయ్య వాంకుడోతు వీరన్న గొడుగు వెంకట్ పుల్ల అశోక్ ఎల్. దీప సుచందర్ డి. తిరుపతి లకు పాటు ప్రతినిధులు పాల్గొన్నారు.

# గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 9వ వార్డు పరిశీలన





### -నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుంది
### - ఏఎంసి వైస్ చైర్మేన్ సర్దార్ ఖాన్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డ్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 9 వ వార్డులో పర్యటించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, గాజుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలు దశలవారీగా నెరవేరుస్తుందని, ఇల్లు లేని నిరుపేదలకు ప్రజాపాలనలో దరఖాస్తులు పెట్టుకున్న వారికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని, ఇంటింటి సర్వేకు వచ్చిన అధికారులకు లబ్ధిదారులు సహకరించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ కేవలం మాటలకే పరిమితమైందని కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పరిపాలన చేస్తూ అందరి మన్ననలను పొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సబ్బని నరేష్, సాహేద్, గుంటుకు యాదగిరి, అస్గర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీదే గెలుపు

### -బీజేపీ సీనియర్ నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జయకేతనం ఎగురవేస్తుందని బీజేపీ సీనియర్ నాయకులు మాదాడి జశ్వంత్ రెడ్డి అన్నారు. గజ్వేల్ లో ఆదివారం మాదాడి జశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు కలుగుతుందని, మోడీ సారథ్యంలో భారతదేశం అభివృద్ధిలో ముందడుగు వేస్తుందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాలు కైవసం చేసుకుంటుందని ఆయన అన్నారు. ఉమ్మడి మెదక్ జెడ్పి పీటం బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గజ్వేల్ మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, గజ్వేల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ కొన్నె రాజిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు గులాం హైదర్ ఎగ్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# సిరి హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ప్రతి ఒక్కరు ఒక క్రమం తప్పకుండా అన్ని రకాల టెస్టులు చేసుకోవాలి..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్:15 ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా అన్ని రకాల టేస్ట్ చేసుకోవాలని సిరి హాస్పిటల్ డాక్టర్: లింగారెడ్డి అన్నారు. ఆదివారం ముహూర్తం మండలంలోని పాలెం గ్రామంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను సిరియా హాస్పిటల్ ఆర్మూరు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ లో ప్రముఖ వైద్యులు సిరి హాస్పిటల్ డాక్టర్: లింగారెడ్డి, డాక్టర్: శిరీష, డాక్టర్: అజయ్ రెడ్డి, డాక్టర్: శ్రీకాంత్, డాక్టర్: సునీల్, డాక్టర్: ఈశ్వంత్, డాక్టర్: సౌమ్య ఈరోజు 400 మంది రోగులకు షుగర్, ఈసీజీ, కొలెస్ట్రాల్ బిఎండి పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా చేయగలుగుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకున్నప్పుడే ముందస్తు రోగాన్ని గుర్తించవచ్చు అని.రోగాన్నిగుర్తించినప్పుడేవైద్యంసకాలంలోఅందుతుందన్నారు. మా హాస్పిటల్ ద్వారా ప్రతి సంవత్సరం గ్రామాలలో హెల్త్ క్యాంపులునిర్వహించడంజరుగుతుందని,వారికిఉచితంగామందులుఅందిస్తున్నామనిఈరోజుఇక్కడనిర్వహిస్తున్నామన్నారు. మా హాస్పిటల్ లో అతితక్కువధరలకువైద్యాన్ని అందిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. మున్ముందు మరెన్నో సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. పాలెం గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించినందుకు గ్రామస్తులు, గ్రామ పెద్దలు హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# హరీశ్ రావు పై యువ రైతు అభిమానం

### -వరి నారులో టి హెచ్ ఆర్



నంగునూరు, డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక):

నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన ఓ యువ రైతు వరి పంట సాగులో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుపై అభిమానాన్ని, నంగునూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు జాప శ్రీకాంత్ రెడ్డిపై విధేయతను వినూత్నంగా చాటుకున్నాడు. మగ్దుంపూర్ గ్రామానికి చెందిన చిట్యాల సురేశ్ అనే యువ తన వరి నారు పొలంలో టి హెచ్ ఆర్, జె ఎస్ ఆర్ అనే అక్షరాలు కనబడేలా వడ్లను పోసి(తుకం పోశాడు) అలుకుడు చేశాడు. ఆ అక్షరాలు నారులో అందంగా కనిపిస్తున్నాయి. చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. హరీశ్ రావు అంటే తనకు అభిమానమని, ఆయనపై ఉన్న గౌరవంతో వినూత్నంగా వరి నారు టి హెచ్ ఆర్ అనే ఆంగ్ల అక్షరాలు కనిపించేలా అలుకుడు చేసినట్లు చిట్యాల సురేశ్ తెలిపాడు. అంతేకాదు నంగునూరు మండల మాజీ మండల పరిషత్ అధ్యక్షుని పేరులోని పొడి ఆంగ్ల అక్షరాలు జె ఎస్ ఆర్ వరి నారుపై వచ్చేలా అందంగా తుకం పోసి జాప శ్రీకాంత్ రెడ్డిపై తన విధేయతను చాటుకున్నాడు.

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ





సుల్తానాబాద్,డిసెంబర్-15 (తెలంగాణ పత్రిక): నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ నీరుకుల రోడ్డులో గల శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రస్తుతం అమెరికాలో నివాసముంటున్న దేవులపల్లి దీప జనార్ధన్ దంపతులు ఆదివారం అయ్యప్ప దీక్షాపరులకు అన్న ప్రసాద వితరణ చేసినారు.ముందుగా గురుస్వామి మాటేటి శ్రీనివాస్ అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవులపల్లి దీప జనార్ధన్ దంపతుల స్నేహితుడు కొత్తూరి రమణా చారి గురుస్వామి ఆధ్వర్యంలో ఇక్కడ ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దేవులపల్లి దీపా జనార్ధన్ దంపతుల తరపున వారి స్నేహితుడు కొత్తూరి రమణా చారి గురుస్వామిని అన్నదాన కమిటీ వారు సన్మానించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు మాటేటి శ్రీనివాస్, సుంక శ్రీధర్,లెక్కల గంగాధర్, టి.కే. తిరుపతి, తాండ్ర శ్రీధర్, అయ్యప్ప దీక్షాపరలు, మహిళలు పాల్గొన్నారు.

# లింగన్నపేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 15)రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో 1983-84 సంవత్సరం ఎస్ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున జడ్పిహెచ్ఎస్ లింగన్నపేట లో జరుపుకున్నరు ఇట్టి కార్యక్రమానికి వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులు డి నర్సింగరాభావకర్ రెడ్డి రాంరెడ్డి నాటి విద్యార్థులు నేడు ఉపాధ్యాయులు బూస లక్ష్మణ్ శ్రీనివాస్ రెడ్డి సత్యనారాయ కిషన్ రావ్వు కిష్టారెడ్డి రమేష్ గంగాధర్ లక్ష్మి పద్మ షాదుల్లా నాటి 43 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రతిభను వెలుగులోకి తేవడమే ఆల్ఫోర్స్ లక్ష్యం

**-మ్యాథ్స్ ఒలంపియా టెస్ట్ కు విశేష స్పందన.**
**- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి.**



సుల్తానాబాద్,డిసెంబర్-15 (తెలంగాణ పత్రిక): విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల లక్ష్యమని ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆదివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఏమాట్ 2024 పేరిట మ్యాథ్స్ ఒలంపియా టెస్ట్ ను నిర్వహించగా విశేష స్పందన లభించింది. జిల్లాలోని పలు పాఠశాలల నుంచి 517 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభకు పదును పెట్టారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఏటా రామానుజన్ జయంతి సందర్భంగా మాథ్స్ ఒలంపియాడ్ టెస్టు నిర్వహించి ఎంతోమంది విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నామన్నారు. ప్రతిభగల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తున్నామనీ, ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్వం పొందుతుందన్నారు. ప్రతిభావంతులను గుర్తించి వారికి పారితోషంతో పాటు సర్టిఫికెట్స్ అందజేస్తున్నామని అన్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేసిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాప బృందం పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన దత్తాత్రేయ మందిరంలో వైభవంగా జరిగిన విగ్రహప్రతిష్టాపన మహోత్సవం





బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 15 తెలంగాణ పత్రికనిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల పరిధిలోని బస్వపూర్ గ్రామంలో దత్త జయంతి సందర్భంగా నూతనంగా నిర్మించిన దత్తాత్రేయ మందిరంలో వైభవంగా జరిగిన విగ్రహప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ శ్రీ.కాసుల బాలరాజు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి దత్తత్రేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ప్రజలకు దత్తత్రేయ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోటగిరి మండల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 17న గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా స్థాయి సమావేశం



పాలకుర్తి,డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక):గౌడ జనహక్కులపోరాట సమితి జిల్లా స్థాయి విస్తృత సమావేశం17.12.2024మంగళవారం ఉదయం 11 గంటలకు కొడకండ్ల మండల కేంద్రంలోని గౌడ సొసైటీ హాలులో నిర్వహించబడును. ఈ సమావేశానికి గౌడజన కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవ స్థాపక అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ విచ్చే యుచున్నారు గౌడ కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యల పైనసర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను పోరాట పటిమను అన్ని సొసైటీలలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకుపాపన్న గౌడ్ లక్ష్యాలను ఆశయాలను తీసుకుపోవడం ప్రధానంగా ఈ సభ లో చర్చించడం జరుగు తుంది కావున ఈ ప్రతినిధుల సభకు జనగామ జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు మహిళా యూత్ ఉద్యోగస్తులు ప్రతినిధులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామనిగౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్ల సోమనారాయణ గౌడ్జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మెట్ట శ్రీనివాస్ గౌడ్రాష్ట్ర కార్యదర్శిలు కమ్మగానిపరమేశ్వర గౌడ్ గిరగిరాని సమ్మయ్య గౌడ్ జిల్లా కార్యదర్శిలు కళ్లెం పరుశరాములు గౌడ్ బండి సోమయ్య గౌడ్పులి ప్రభాకర్ గౌడ్ చెరుకు రాములు గౌడ్ గూడ దామోదర్ గౌడ్పాలకుర్తి మండల అధ్యక్షులు పొడి శెట్టివెంకన్నగౌడ్బాలగానియాకయ్యగౌడ్మండలప్రధానకార్యదర్శిగూడ యాదగిరిగౌడ్తదితరులు పాల్గొన్నారు

# ఫిర్యాదు చేస్తే ఏ అధికారి పట్టించుకోవడం లేదు





**-మేము పోలీస్, ఎక్సైజ్ శాఖలో పనిచేస్తాం మమ్మల్ని మీరు ఎవరు ఏం చేయలేరు**
**- తోటి వారిని బెదిరిస్తున్న వైనం**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15: ఎక్సైజ్ శాఖ , పోలీస్ శాఖ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నామని మమ్మల్ని మీరు ఎవరు ఏం చేయలేరని మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పాత రాజంపేట గ్రామానికి చెందిన గణపురం రాజయ్య, బాలయ్య ,లింగం, రమేష్, అరుణ్, మహేందర్, రాజేందర్, మణెమ్మ, లత, రాజవ్వ తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని పాత రాజంపేట గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 114/41 లో గల 5 ఎకరాల భూమి 15 మంది పొత్తుల గల భూమిని అందులోని ఒక కుటుంబానికి చెందిన ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖలో పనిచేస్తున్న గణపురం ఎల్లయ్య , గణపురం రాజశేఖర్, గణపురం రాజకుమార్ , గణపురం ప్రవీణ్ కుమార్ లు కబ్జా చేస్తూ అక్రమంగా మా భూమిని దున్నుతున్నారని ఇట్టి భూమిని 15 మంది కలిసి పంచుకుందాం అంటే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ మా జోలికి వస్తే మిమ్మల్ని చంపుతామని భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరిస్తున్నారని మా భూమిలో జెసిబి ,టాక్టర్ పెట్టు చదును చేస్తే అడ్డుపడితే మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా అడ్డస్తే చంపివేస్తామని బెదిరిస్తున్నారని వారితో మాకు ప్రాణాహని ఉందని, ఇటి విషయం పైన కామారెడ్డి ఎమ్మార్వో , జిల్లా కలెక్టర్ కార్యాలయము ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని, వీరితోపాటు జిల్లా ఎస్పీ కి, దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని అయినా కూడా వారు పట్టించుకోవడంలేదని, వారు పోలీస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నారని అందుకే అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. .ఇప్పటికైనా జిల్లా ఎస్పీ సింధు శర్మ, జిల్లా కలెక్టర్ స్పందించి మాకు 5 ఎకరాల భూమిని 15 మంది కుటుంబ సభ్యులకు ఇవ్వాలని అధికారులను వేడుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతుకు న్యాయం జరిగేలా నష్టపరిహారం అందేలా చూడండి

**-బోగిన బోయిన కోటేశ్వరరావు**



చంద్రుగొండమండలడిసెంబర్15 (తెలంగాణ పత్రిక) చంద్రుగొండ మండలంలోని రావికంపాడు గ్రామంలో గత కొన్నిరోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు నీళ్ల డ్రమ్ములో కలుపు మందు కలపడం రైతు ఇమ్మడి శీను తన మూడు ఎకరాల పంటకు పిచికారి చేయడం వలన పంట పూర్తిగా ఎండిపోయింది. చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదు చేశాడు. వివిధ పార్టీల నుంచి నాయకులు వచ్చి పంటను చూసి ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి కూడా తీసుకు వెళ్లడం జరిగింది.బాధితుడు ఇమ్మడి శ్రీను, కు న్యాయం జరగాలని నష్టపరహారం అందాలని రావికంపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోగినబోయిన కోటేశ్వరరావు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ను కలిసి రైతు గోడును విన్నవించాడు. ఇప్పటివరకు పంటకు పెట్టుబడి నాలుగు లక్షల వరకు పెట్టాడని సుమారు పది లక్షల రూపాయలు నష్టపోయాడని రైతు కుటుంబం వీధిన పడాల్సి వస్తుందని తెలిపాడు. రైతుకు ఎలాగైనా న్యాయం చేయాలని కోరాడు. జారే ఆదినారాయణ స్పందిస్తూ నష్టపరిహారాన్ని జిల్లా కలెక్టర్ తో మాట్లాడి త్వరలోనే అందేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కల ముత్యాలరావు, ఇమ్మడి కార్తీక్ పాల్గొన్నారు.

# మదినగూడ లో ఘనంగా జరిగిన ఓక్ ట్రీ ఇంటర్నేషనల్ స్కూల్ 8వ వార్షికోత్సవం పాల్గొన్న ప్రిన్సిపాల్ డైరెక్టర్ గాయత్రి రావు, ముఖ్యఅతిథిగా అపర్ణ సురభి పాల్గొన్నారు.





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక)మదినగూడ లో మంజీరా లైన్ రోడ్ లో 2017లో స్థాపించబడిన ఓక్ట్రీ స్కూల్ ఇంటర్నేషనల్, తన 8వ విద్యాసంవత్సరాన్ని జరుపుకుంటుంది, ప్లే గ్రూప్ నుండి గ్రేడ్ 5 వరకు విద్యార్థులకు అందించబడుతుంది. పాఠశాల ప్రాజెక్ట్ - ఆధారిత కార్యాచరణ- ఆధారిత అభ్యాసాన్ని నొక్కిచెప్పే సమగ్ర పాఠ్యాంశాలను అనుసరిస్తుంది, విద్యార్థులు అభివృద్ధి చెందగల డైనమిక్ వాతావరణాన్ని సృష్టిస్తుంది.16 సంవత్సరాల అనుభవాన్ని తీసుకువచ్చే ప్రిన్సిపాల్ డైరెక్టర్ గాయత్రీ రావు నాయకత్వంలో, పాఠశాల ఒత్తిడి లేని వాతావరణాన్ని నిర్ధారిస్తూ విద్యా నైపుణ్యం కోసం లక్ష్యంగా పెట్టుకుంది. దాని ప్రగతిశీల విధానానికి అనుగుణంగా, పాఠశాల రాబోయే విద్యా సంవత్సరానికి మాంటిస్సోరి తరగతి గదిని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది, ఇది మరింత పెంపొందించే అభ్యాస స్థలాన్ని అందిస్తోంది. ఓక్ట్రీ లోని పాఠ్యాంశాలు సంతులిత విద్యను అందిస్తాయి, శాస్త్రీయ పాశ్చాత్య నృత్యం, యోగా కుంగ్ఫు వంటి పాఠ్యేతర కార్యకలాపాలతో విద్యావేత్తలను కలపడం. విద్యార్థులు వారి మొత్తం అభివృద్ధిని ప్రోత్సహించే ఆనందకరమైన, ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా అన్వేషించడానికి ఎదగడానికి ప్రోత్సహించబడ్డారు. డిసెంబర్ 14న, పాఠశాల తన 8 వ వార్షికోత్సవాన్ని నిర్వహించింది, ప్లేగ్రూప్ నుండి గ్రేడ్ 5 వరకు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించే ఒక శక్తివంతమైన కార్యక్రమం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపర్ణ సురభి విచ్చేశారు. పిల్లలను శ్రద్ధగా, అంకితభావంతో పెంచడం, అలాగే పిల్లల విలువలను రూపుమాపడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంత ముఖ్యమో అనే అంశంపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేసిన అపర్ణ సురభిరాబోయే విద్యా సంవత్సరంలో మాంటిస్సోరి పద్ధతిని ప్రవేశపెట్టే ప్రణాళికలను ప్రిన్సిపాల్ గాయత్రీ రావు పంచుకున్నారు. ప్రిన్సిపాల్ డైరెక్టర్ గాయత్రి రావు మాట్లాడుతూ.. భవిష్యత్తులో 10వ తరగతి వరకు విస్తరించే తరగతులతో పాఠశాల ఆఫర్లను విస్తరించాలనే ఉద్దేశ్యాన్ని వెల్లడించారు. ఈ విస్తరణ అభ్యాసాన్ని మరింత మెరుగుపరచడానికి వినూత్నమైన ఆకర్షణీయమైన బోధనా పద్ధతులను తెస్తుంది. అనుభవం బలమైన పునాది సమగ్ర అభివృద్ధికి నిబద్ధతతో, ఓకే ట్రీ స్కూల్ ఇంటర్నేషనల్ రాబోయే సంవత్సరాల్లో నిరంతర విజయానికి సిద్ధంగా ఉన్నామనితెలిపారు..

# కొండగట్టు 23 వ గిరి ప్రదక్షిణ.ప్రసిద్ధ పుణ్యక్షేత్రం

**-కొండ చుట్టూ సామూహిక గిరి ప్రదక్షిణ**



కొడిమ్యాల డిసెంబర్ 15. తెలంగాణ పత్రిక.మల్యాల మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు కొండ చుట్టూ సామూహిక గిరి ప్రదర్శన ఆదివారం చిలుకూరి బాలాజీ శివాలయ అర్చకులు రామదాస్ సురేశ్ ఆత్మారాం గురువు సందేశంతో ఉదయం ఏడు ముప్పై నిమిషాలకు గిరి ప్రదక్షిణ ప్రారంభం అయి కొండగట్టు గిరి చుట్టూ చేపట్టిన కార్యక్రమంలో 100 మంది అయ్యప్ప దీక్షాస్వాములు,1000 మంది భక్తులు కొండగట్టు దిగువన గల బస్టాండ్ సమీపంలోని ఆంజనేయస్వామి విగ్రహం నుంచి ప్రారంభమైన ప్రదక్షిణ,దిగువ కొండగట్టు మీదుగా ఘాట్‌రోడ్డు గుండా సుమారు 8 కిలోమీటర్ల మేర ఈ గిరి ప్రదక్షిణ సాగింది.ఈ సందర్భంగా సురేశ్ ఆత్మరాం మాట్లాడుతూ డిసెంబర్ 17.న పాదయాత్రగా అయోధ్య రాముల వారి దర్శనానికి పాదయాత్రగా బంగారుతో తయారుచేసిన శ్రీరాముని పాదుకలు పల్లకిలో మోసుకుంటూ తీసుక వెళ్లడం జరుగుతుంది. గిరి ప్రదక్షిణ లో పాల్గొన్న భక్తులు అయోధ్య కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.నూతనంగా ఏర్పాటు చేసుకున్న గిరిప్రదక్షిణ దారి ఎమ్మెల్యే ఎంపీ సహకారంతో ఏర్పాటు నునుపు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

# నెల్లికుదురు లో కొనసాగుతున్న రాష్ట్ర క్రీడలు..





తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్15: మండల కేంద్రం నెల్లికుదురులో కురస్,తాగుతా, నెట్ బాల్ రాష్ట్రస్థాయి 68 వ,ఎస్ జి ఎఫ్ క్రీడలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జి సత్యనారాయణ,రాష్ట్ర పరిశీలకులు పివి రమణ, కృష్ణమూర్తి,శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆదివారం రెండో రోజు ఆటలు హోరాహోరీగా తలపడ్డాయి.నెట్ బాల్ లో జట్లు సెమీఫైనల్ కుచేరుకున్నాయి.తాగుతా,కురుషు,మార్షల్,ఆర్ట్స్, వెయిట్ కేటగిరి విభాగాల వారిగా క్రీడలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జాతీయ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇక్కడ ఎంపికైన వారు తాగుతా మణిపూర్, కురుష్ ఢిల్లీ, నెట్ బాల్ ఛత్తీస్గడ్ రాష్ట్రాలలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ చెడుపల్లి ఐలయ్య,కొప్పుల శంకర్ ,కొమురయ్య,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయం లో ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు...

**-పలు పూజా కార్యక్రమాలు, అన్నదానం....**



ఏటూరునాగారం డిసెంబర్15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం లో ఆదివారం ఉదయం నుండి దత్తాత్రేయ స్వామికి,బాబాకి పంచామృత అభిషేకాలు, అర్చన కార్యక్రమం దేవాలయం అర్చకులు ఎల్లాప్రగడ భాను ప్రకాశ్ శర్మ, చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, కమిటీ ఆధ్వర్యంలో దత్తాత్రేయ జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం హారతి తర్వాత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం పలువురు సహకారంతో నిర్వహించారు. అలాగే అయ్యప్ప స్వామి మాలదారులకు భిక్ష కూడా ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు 2000 వేల మంది కి పైగా విచ్చేసి విజయ వంతం చేశారు.ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బచ్చు సతీష్, కోశాధికారి వెంకట్రావు, కమిటీ సభ్యులు అతికే సతీష్, నర్సింహాచారి,తిరుపతి, రమేష్ మహిళా కమిటీ సభ్యులు సుశీల,తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కళ్యాణమండపం ప్రారంభోత్సవం





కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 15( తెలంగాణ పత్రిక) కేసముద్రం ఎం.కె కళ్యాణ మండపం ఆదివారం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ వద్దిరాజు మాజీ ఎంపీ హనుమంతరావు, భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాస్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, నన్నపనేని నరేందర్,బానోతు శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ పూల, మాజీ ఛైర్మన్ వీరమల్ల తదితర ప్రముఖులతో కలిసి కేసముద్రంలో ఏం.కే.ఫంక్షన్ హాలును ప్రారంభించారు. అనంతరం మాజీ ఎంపీ హనుమంతరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ఓబీసీనని చెప్పుకోవడమే తప్ప ఒరగబెట్టిందేమీ లేదని,కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేయకపోవడం తీవ్ర విచారకరమని మాజీ ఎంపీ వీ.హనుమంతరావు అన్నారు.గత ప్రభుత్వాలు కులగణన ఎందుకు చేయలేదని అడుగుతున్న మోడీ, ఇప్పుడు అధికారంలో ఉన్న ఆయనే చేయొచ్చు కదా అని ప్రశ్నించారు.మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో ఏం.కే.కన్వెన్షల్ (మున్నూరుకాపు ఫంక్షన్ హాల్)హాల్ ప్రారంభోత్సవానికి వీహెచ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాంతాలు,రాజకీయాలకు అతీతంగా మనం పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని స్పష్టం చేశారు.బీసీలలోని ఇతర కులాల వారితో సఖ్యతగా మెలగడం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందన్నారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈరోజు తనకు ఎన్నో పనులు ఉన్నప్పటికీ ఎంపీ వద్దిరాజు, శాసనసభ్యులు గంగుల ఆహ్వానించడంతో ఇక్కడకు రావడం జరిగిందన్నారు.మారుమూలన ఉన్న ఒక మండల కేంద్రంలో పెద్ద ఫంక్షన్ హాలు కట్టడం,ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం,ఈ సందర్భంగా బంధువులందరిని


కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.వేర్వేరు పేర్లతో పిలువబడుతున్నా కూడా మున్నూరుకాపు,తెల గ, కాపులు,బలిజ,తూర్పు కాపులంతా ఒకటేనని..ప్రాంతాలకు అతీతంగా మన సంఘటిత శక్తిని నిరూపించుకోవలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే గంటా చెప్పారు.భవిష్యత్ మనదేనని, రాజకీయాలను శాసించే రోజులు తప్పకుండా వస్తాయని శ్రీనివాసరావు ధీమా వ్యక్తంచేశారు.

ఈ సందర్భంగా ఆయన కేసముద్రం మున్నూరుకాపు సంక్షేమ సంఘానికి రూ.5లక్షలు విరాళంగా అందజేశారు.ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో మున్నూరుకాపు నాయకులు 9మంది ఎమ్మెల్యేలు ఉంటే,అదే ఇప్పుడు 3గురు మాత్రమే ఉన్నారన్నారు.మన జనాభా గణనీయమైన సంఖ్యలో ఉన్నప్పటికీ రాజ్యాధికారం దక్కకపోవడం శోచనీయమన్నారు.అవసరమైన ప్రతి సందర్భంలో మన సంఘటిత శక్తిని చూపుద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ,మనమందరం ఐకమత్యంతో ముందుకు సాగుతున్నామని చాటి చెప్పడానికి ఈ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమమే మంచి ఉదాహరణ అన్నారు. మనం రూపొందించుకున్న బైలా ఇతర కుల సంఘాలు కూడా మార్గదర్శనంగా తీసుకున్నాయని వివరించారు. ఈ ఫంక్షన్ హాలును ఇంత మంచిగా నిర్మించడం, ప్రారంభోత్సవానికి పెద్ద సంఖ్యలో హాజరవ్వడం రెండు తెలుగు రాష్ట్రాల చెందిన మన బంధువులకు ఆదర్శనీయమన్నాడు.మున్నూరు కాపులమైన మనం రైతు బిడ్డలం,పది మందికి అన్నం పెట్టే వాళ్లం,సాయపడేవాళ్లమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.పవన్ కళ్యాణ్ మాదిరిగా మన సంఘటిత శక్తిని నిరూపించుకుందామని, అవసరమైన ప్రతి సందర్భాన్ని సద్వినియోగం చేసుకుందామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీసీలలోని ఇతర కులాల వారితో స్నేహభావాన్ని పెంపొందించుకుంటూ రాజ్యాధికారం వైపు వడివడిగా అడుగులేద్దామని పిలుపునిచ్చారు.ఫంక్షన్ హాల్ నిర్మాణానికి తమ వద్దిరాజు కుటుంబం సాయపడిందని,అవసరమయితే ఇక ముందు కూడా తోడ్పాటు అందిస్తామని ఎంపీ రవిచంద్ర తెలిపారు.

ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, నన్నపనేని నరేందర్,బానోతు శంకర్ నాయక్,మున్నూరుకాపు ప్రముఖులు వీ.ప్రకాష్,సీ.విఠల్,కొండా దేవయ్య, సర్ధార్ పుటం పురుషోత్తమ రావు,రౌతు కనకయ్య,పారా నాగేశ్వర్ రావు,దిండిగాల రాజేందర్,ఆర్జేసీ కృష్ణ,దుర్గం రవీందర్,ఆకుల గాంధీ,డాక్టర్ బీఎల్ఏన్ పటేల్,ఆకుల రజిత్,మరికల్ పోత సుధీర్ కుమార్,కొత్త సీతారాములు తదితరులు హాజరై ప్రసంగించారు.కేసముద్రం మున్నూరుకాపు సంక్షేమ సంఘానికి రౌతు కనకయ్య లక్షా పదివేల రూపాయలు విరాళంగా అందించారు. మంగళ వాయిద్యాలు,వేద పండితుల మంత్రోచ్ఛరణాలు ,హోమం,పూజలతో ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. మున్నూరుకాపు సంఘం కేసముద్రం శాఖ ప్రముఖులు చందా గోపి,కమటం స్వామి,సిం గంశెట్టి ఏకాంతం తదితరులు అతిథులకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించారు,

జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా వేదికపై ప్రముఖులంతా చేయిచేయి కలిపి అభివాదం చేస్తూ మున్నూరుకాపుల ఐక్యతను చాటి చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారంతా "జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు","వర్థిల్లాలి వర్థిల్లాలి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమం లోజిల్లా అధ్యక్షులు నీలం శ్రీనివాస్ ప్రధాన సలహాదారులు తుంపెల్ల శ్రీనివాస్ రావుల మురళి దామర కొండ ప్రవీణ్ గనె. యాదగిరి.,మండల అధ్యక్షులు కమటం శ్రీనివాస్ ఆకుల సుధాకర్ పాల శ్రీనివాస్ సుందర వెంకన్న నూకల వెంకటేశ్వర్లు ముత్యాల శివకుమార్ మామిడి శోభన్ బాబు కమటం పెద్ద స్వామి దళ్వాయి శ్రీనివాస,తోట నాగయ్య పిన్ని రాము కొంతం శ్రీనివాస్ ఆరుద్ర శ్రీనివాస్ రావుల వెంకన్న మాసాడి శ్రీనివాస్ కమటం శ్రీధర్ పాల్గొన్నారు.

# పటిష్టంగా రెవెన్యూ వ్యవస్థ



మామిళ్లగూడెం: రెవెన్యూ వ్యవస్థ మరింత పటిష్టంగా ఉండేందుకు మండల స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కారమయ్యేలా చూడాలని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో ధరణి, ప్రజావాణి, ధ్రువీకరణలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని డీటీ,ఆర్ఐ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ అన్ని క్యాటగిరీలకు చట్టాలపై అవగాహన కలిగేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ధరణి దరఖాస్తులు సమర్పించే సమయంలో మాడ్యూల్ ప్రకారం సంబంధిత డాక్యుమెంట్లు జత చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు సమర్పించిన నెలలోనే పరిషారం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, దరఖాస్తు చేసే ముందు దరఖాస్తుదారునికి పూర్తి అవగాహన కలిగేలా గైడ్ చేయాలని సూచించారు. ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి చేపట్టాలని, అన్ని శాఖల అధికారులు ఇందులో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం శాఖాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి.. స్వీకరించిన అర్జీలపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాల న్నారు.

ఎస్టీ,ఎస్సీ,మానవ హకుల, గ్రీన్ ట్రిబ్యునల్ తదితర కమిషన్లకు నివేదికలు సమయంలోగా సమర్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల పరిశీలన పెండింగ్ లేకుండా వెనువెంటనే పూర్తి చేయాలన్నా రు. చెరువుల భూముల విషయమై ఇరిగేషన్, రెవెన్యూ, గూగుల్ మ్యాపులు సరిచూసుకొని ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డీఆర్వో ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు జి.గణేశ్, ఎల్.రాజేందర్, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి





జగిత్యాల జిల్లా ,తెలంగాణ దినపత్రిక ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర సదస్సు కరపత్ర ఆవిష్కరణ ఆదివారం జిల్లాలోని టౌన్ హాలో ఆవిష్కరించడం జరిగింది.ఈనెల 21న హైదరాబాద్‌సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టఫ్ అధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కళాకారులఆత్మ గౌరవ రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుంది. కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అర్హులైన కళాకారులకు 25 వేల పెన్షన్ కల్పించాలని సాంస్కృతిక సారధిలో 1000 ఉద్యోగాలు పెంచాలని మరియు ఇందిరమ్మ ఇండ్లలో 10% వాటా ఉద్యమ కళాకారులకు ఇవ్వాలని మరియు ప్రభుత్వ గుర్తింపు కార్డుఅందజేయాలని ఐదు డిమాండ్లతో ఈ యొక్క రాష్ట్ర సదస్సును నిర్వహించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమములో జగిత్యాల జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు జవ్వాజి శంకర్. ఉద్యమకళాకారులు జిల్లా అధ్యక్షులు గంగాధర్ నాయక్,ప్రధాన కార్యదర్శి మల్యాలసతీష్ కుమార్, కోశాధికారి కండ్లే అంజన్న, ఉపాధ్యక్షులు సంగేపు బాపు,సాంస్కృతిక కార్యదర్శి ఈదునూరి రమేష్,సైదల గంగజల,బొల్లి రాజుయాదవ్, సబ్బు జగన్, ఓరుగంటి రాకేష్, అరికెల్ల చందు, అదినేని రజనీకాంత్,తదితర కళాకారులు పాల్గొన్నారు.

# ఎందరికో రుణం.. కొందరికే మాఫీ?


కరీంనగర్, : కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీ జాబితాల్లో మెజార్టీ రైతుల పేర్లు గల్లంతయ్యాయి. పదులు, వందల సంఖ్యలోనే కాదు, ఏకంగా ఊళ్లకు ఊళ్లే జాబితాల నుంచి కనుమరుగయ్యాయి. రుణం తీసుకున్న వారిలో 40 శాతం మందికి కూడా మాఫీ వర్తించలేదు. కొన్ని చోట్లయితే కనీసం ఒక్కరికీ అమలు కాలేదు. జగిత్యాల జిల్లా ఇండియన్ బ్యాంక్ ఐదు శాఖల పరిధిలో చూస్తే వేలాది మంది రైతులకు రుణమాఫీ జరగలేదు. ఒక్కో బ్రాంచ్ పరిధిలో కనీసం ఐదు నుంచి ఏడు గ్రామాల రైతులు పంట రుణాలు తీసుకున్నా పెద్ద సంఖ్యలో రైతులకు వర్తించలేదు. మొదటి దఫా ఐదు బ్రాంచ్‌ల పరిధిలో కేవలం ఒక్క రైతుకు మాత్రమే రుణమాఫీ జరిగింది. రెండో దఫా 1500 మందికి మాఫీ అయినట్టు జాబితా వచ్చింది. రాయికల్ మండలం మైతాపూర్‌లోనే మెజార్టీ రైతుల పేర్లు జాబితాల్లో కనిపించలేదు. ఒక్క ఇండియన్ బ్యాంకే కాక, జిల్లాలో రెండు శాఖలతో ఉన్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లోనూ ఇదే దుస్థితి. 228 రుణం తీసుకోగా, అందులో కేవలం ఇద్దరికే మాఫీ జరిగింది. ఇక రెండో దఫా ఏ మేరకు జరిగిందన్న విషయం తెలియడం లేదు. సింగిల్ విండోల్లో మాఫీ పొందిన వారిలోనూ పెద్ద సంఖ్యలో పేర్లు గల్లంతు కాగా, వాటిని సైతం ఈ జాబితాలో సరిచేసిన పరిస్థితి కనిపించడం



లేదు. ఇటు కరీంనగర్ జిల్లాలోనూ ఇలాంటి పరిస్థితే కనిపించింది. కొత్తపల్లి మండలం బావుపేటలోని ఇండియన్ బ్యాంక్ పరిధిలో లోన్ తీసుకున్న 700 మందిలో మొదటి విడుత కేవలం ఏడుగురికే మాఫీ జరిగింది. శంకరపట్నం మండలం మొలంగూర్ ఇండియన్ బ్యాంకు పరిధిలో 14గ్రామాలకు చెందిన 640 మంది లోన్ తీసుకుంటే ఒకరిద్దరికి మాత్రమే మాఫీ అయింది. వేలాది మంది పేర్లు జాబితాలో గల్లంతు కావడంతో రైతులు ఆందోళన వ్యక్తమవుతున్నది

# పర్యవేక్షణ లోపం.. స్వచ్ఛతకు విఘాతం!

వేములవాడ: ఆధ్యాత్మిక క్షేత్రమైన వేములవాడ పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు అధికార యంత్రాంగం చేస్తున్న ప్రయత్నానికి పట్టణ శివారు రోడ్ల వెంబడి కొందరు ఇష్టారాజ్యంగా వ్యర్థాలు పారబోస్తూ విఘాతం కలిగిస్తున్నారు. మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ నామమాత్రం కావడం ఇందుకు దోహదపడుతోంది. పట్టణంలోని రెండు బైపాస్ రహదారుల వెంబడి, మూలవాగు, పట్టణ శివారు కాలువలు, మూలవాగు, పట్టణంలోని ఖాళీ స్థలాలు వ్యర్థాలకు నిలయంగా మారాయి. వర్షాకాలం కావడంతో వ్యర్థాలు కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. పట్టణంలోని చాలా ప్రాంతాల్లో పారిశుద్ధ్యం లోపించింది. వేములవాడ పట్టణంతో పాటు మరో అయిదు విలీన గ్రామాలను కలుపుకొని 28 వార్డులున్నాయి. ఇందులో పారిశుద్ధ్యం పనులు చేసేందుకు 93 మంది రెగ్యులర్ కార్మికులు ఉన్నారు. వీరితో పాటు తాత్కాలిక సిబ్బంది పని చేస్తున్నారు. అయినా వార్డుల్లో పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం పనులు జరగడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వానాకాలంలో ప్రతి వార్డులో పారిశుద్ధ్యం పనులు చేపట్టేందుకు దాదాపు రూ.20 లక్షలు కేటాయించి మున్సిపల్ కార్మికులతోపాటు అదనంగా రోజు పది నుంచి పదిహేను మంది కార్మికులను టెండర్ ద్వారా ఏర్పాటు చేసి పనులు చేపట్టారు. మురుగు కాలువల వెంబడి గడ్డి తొలగించడం, కాలువల్లో మురుగు తొలగించడం వంటి పనులు చేపట్టారు. ఈ పనులు కొన్ని కాలనీలకే



పరిమితమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రతిరోజు చెత్త వాహనాల ద్వారా 20 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి డంపు యా ర్డుకు తరలిస్తున్నారు. అయినా కొన్ని వార్డుల్లో చెత్త ఆటోలు రావడం లేదనే ఆరోపణలున్నాయి. వేములవాడ పట్టణంలోని అనేక ప్రాంతాల్లోని రోడ్ల వెంబడి చెత్తా చెదారంతోపాటు కోళ్ల వ్యర్థాలు, ఇతరత్రా వ్యర్థాలను యథేచ్ఛగా పారేయడం పరిపాటిగా మారింది. నియంత్రించాల్సిన మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఇది నిరాటంకంగా సాగుతోంది. రహదారులపై వ్యర్థాలను పారబోసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు.

# జాతీయ రహదారులపై ఆశలు



జగిత్యాల: ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారులపై ఆశలు నెలకొంటు న్నాయి. నిజామాబాద్–జగదల్‌పూర్ జాతీయ రహదారి జగిత్యాల జిల్లాలో కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి మీదుగా మంచిర్యాల వైపు వెళ్తుండగా 4 వరసల రహదారి విస్తరణ కోసం సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించారు. ప్రస్తుతం భూసేకరణ చేపడుతున్నారు. జగిత్యాల–కరీంనగర్ మధ్య ఆరేళ్ల కిందట నిధులు మంజూరైనప్పటికీ భూసేకరణలో జాప్యంతో పనులు రద్దు కాగా ప్రస్తుతం భూసేకరణ ప్రక్రియ పూర్తి కావస్తోంది. కరీంనగర్–వరంగల్ మధ్య 4వరసల రహదారి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నా యి. ఉమ్మడి జిల్లాలో 4 కొత్త జాతీయ రహదారులు కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. జగిత్యాల–పెద్దపల్లి–మంథని–కాటారం వరకు 130 కి.మీ రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా మార్చాలని ప్రతిపాదించారు. ఈ రహదారి నిర్మాణంతో జాతీయ

–రహదారి 565,563,353 అనుసంధానించడమే కాకుండా తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రజలకు అనువుగా ఉంటుందని కాళేశ్వరం క్షేత్రానికి ప్రాధాన్యం లభిస్తుందని భావిస్తున్నారు. కరీంనగర్–వేములవాడ–సిరిసిల్ల జిల్లా కామారెడ్డి జిల్లా పిట్లం వరకు 165 కి.మీ, సిరిసిల్ల–వేములవాడ మీదుగా కోరుట్ల వరకు 65 కి.మీ, కరీంనగర్

.నుంచి రాయపట్నం వరకు 60 కి.మీ, రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లా మంత్రి డి.శ్రీధర్‌బాబు తదితరులు కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. జగిత్యాల–కరీంనగర్ మీదుగా వరంగల్ వరకు జాతీయ రహదారిగా మార్చేందుకు ఆరేళ్ల కిందట నిధులు మంజూరయ్యాయి.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143